తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

24 సెప్టెంబర్ 2024

సంపుటి : 02


సంచిక : 104

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## భారత్‌కు చెందిన పురాతన వస్తువుల అప్పగింత

- ప్రధాని మోడీ పర్యటనలో అమెరికా నిర్ణయం
- క్వాడ్ ఎవరికీ వ్యతిరేకం కాదని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,** 4 వేల పురాతన వస్తువులను అమెరికా భారత్ కు ఇచ్చేయడానికి సిద్ధమైంది. భారత్ నుంచి అక్రమంగా తరలించిన అత్యంత విలువైన పురాతన వస్తువులను తిరిగిచ్చేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. భారత

-మిగతా 2 లో



## తిరుమల ఆలయంలో శాంతిహోమం

- పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంలో ప్రోక్షణ
- ఒకరోజు హోమంతో అంతటా సంప్రోక్షణ కార్యక్రమం
- స్వచ్ఛమైన నెయ్యి తోనే లడ్డూలు..ఇతర ప్రసాదాల తయారీ
- తితిదే ఈవో శ్యామలరావు, ప్రధానార్చకుల వివరణ

**తిరుమల,**

శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం నిర్వహించారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంతో అపచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మహా శాంతియాగం చేపట్టారు. పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా హోమం పూర్తి అయ్యింది. సోమవారం రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహాశాంతి యాగాన్ని నిర్వహించారు. ఆలయంలోని యాగశాలలో ఆగమ

-మిగతా 2 లో




## శ్రీలంక అధ్యక్షుడిగా దిసానాయకే ప్రమాణం

- ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడమే కర్తవ్యమని వెల్లడి

**కొలంబో,**

శ్రీలంకలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు దిసానాయకే సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మార్క్సిస్ట్ పార్టీ లీడర్ అనుర కుమార దిసానాయకే ఆ దేశ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టారు. సెప్టెంబర్ 21న జరిగిన ఎన్నికల్లో మార్క్సిస్ట్-లీనింగ్ నేషనల్ పీపుల్స్ పవర్ కూటమి అధినేతగా పోటీ

-మిగతా 2 లో



## కూల్చివేతల పై హైకోర్ట్ స్టే

- దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ నిర్ధారించండి
- అప్పటి వరకు కూల్చివేతలు ఆపండి
- బాధితుల ఫిర్యాదుతో హైకోర్టు ఆదేశాలు
- సీఎం సోదరుడు తో సహా బాధితులకు కాస్త ఊరట



**హైదరాబాద్,**

చెరువులు, నాలాలపై ఆక్రమణలను కూల్చివేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో హైడ్రా కూల్చివేతల

-మిగతా 2 లో



## జర్నలిజం విలువలకు కట్టుబడి ఉండాల్సిందే

- రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాల్సిందే
- భావస్వేచ్ఛ పరిమితులకు లోబడి కార్యక్రమాలు
- యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుపై రౌండ్ టేబుల్ సమావేశం

**హైదరాబాద్,**

జర్నలిజం విలువలకు కట్టుబడి, చట్టబద్ధంగా పనిచేస్తున్న యూట్యూబ్ ఛానళ్లను మాత్రమే గుర్తించాలని మీడియా అకాడమి నిర్ణయించింది. యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ,

-మిగతా 2 లో

## ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం



- ఎమ్మెల్యే సునీత ఇంటిపై దాడి దారుణం
- వరుస దాడుల వెనక కాంగ్రెస్ కుట్రలు
- ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘాటు విమర్శలు



**మెదక్,**

ఈ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హక్కులను పూర్తిగా కాలరాస్తుందని మండిపడ్డారు. నర్సాపూర్ గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సునీత

-మిగతా 2 లో



## కేరళ యువకుడికి మంకీపాక్స్

**న్యూఢిల్లీ,**

ప్రాణాంతక మంకీపాక్స్‌కు సంబంధించి భారత్‌లో మరో కేసు నమోదైంది. 'ఆరోగ్య ఆత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్ 1బీ' స్ట్రెయిన్‌గా దీన్ని గుర్తించారు. కేరళకు చెందిన యువకుడిలో గతవారం ఈ వ్యాధి నిర్ధరణ అయినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కేరళలోని మలప్పురానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తి యూఏఈ నుంచి

-మిగతా 2 లో

## కులగణన పేరు చెబితేనే ప్రధానికి భయం



- భాజపా బహుజన వ్యతిరేకి అంటూ రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ**

కులగణన పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక భాజపా

-మిగతా 2 లో

## ఢిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు

- కేజ్రీవాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్న సిఎం
- సిఎం సీటు పక్కన సీటు వేసుకుని బాధ్యతలు



**న్యూఢిల్లీ**

దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు. దీనికి సంబంధించిన దృశ్యాలను ఆప్(ంంఖ) ఎక్స్(ట్విటర్) ఖాతాలో షేర్ చేసింది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రామాయణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావించారు. నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది. రాముడు

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

## శ్రీలంక అధ్యక్షుడిగా దిసానాయకే ప్రమాణం

(మొదటి తరువాయి)

చేసిన 55 ఏళ్ల దిసానాయకే మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను ఓడించాడు. శ్రీలంక ఆర్థిక సంక్షోభాన్ని ఒంటరిగా పరిష్కరించుకోలేదని దిసానాయకే అన్నారు. ప్రమాణస్వీకరారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేను మాంత్రికుడిని కాదు.. సాధారణ పౌరుడిని అని ముందే చెప్పాను. నాకు తెలిసినవి, తెలియనివి ఉన్నాయి. ఈ దేశాన్ని ఉద్ధరించడానికి విజ్ఞానం, నైపుణ్యాలు ఉన్నవారిని సేకరించడమే నా లక్ష్యం.' అని ఆయన అన్నారు. చైనా, భారత్, మాల్దీవ్ దేశాలకు చెందిన నాయకులు సోమవారం దిసానాయకేకు అభినందనలు తెలిపారు. శ్రీలంక తన జాతీయ స్థిరత్వం, అభివృద్ధిని కొనసాగించాలని చైనా భావిస్తోందని.. సాఫీగా ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి సోమవారం తెలిపారు. 2000లో తొలిసారిగా పార్లమెంటుకు ఎన్నికైన దిసానాయకే అప్పటి అధ్యక్షురాలు చంద్రికా కుమారతుంగ ఆధ్వర్యంలో వ్యవసాయం, నీటిపారుదల శాఖ మంత్రిగా కొంతకాలం పనిచేశారు. 2019లో తొలిసారి అధ్యక్ష పదవికి పోటీ చేసి రాజపక్సే చేతిలో ఓడిపోయారు. మళ్లీ 2024లో రణిల్ విక్రమసింఘేపై అధ్యక్ష పోటీలో గెలిచారు. శ్రీలంక దేశంలో 2022 సంవత్సరంలో ఆహారాలు, మందులు, వంటగ్యాస్, ఇంధనం వంటి నిత్యావసరాల కొరత ఏర్పడింది. తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని శ్రీలంక ఎదుర్కొంది. ప్రజలు నిరసనలు చేయడంతో అప్పటి అధ్యక్షుడు గోటబయ రాజపక్స అధ్యక్ష పదవికి రాజీనామా చేసి దేశం విడిచి పారిపోయాడు.

## కేరళ యువకుడికి మంకీపాక్స్

(మొదటి తరువాయి)

ఇటీవల వచ్చాడు. అతడిలో ఎంపాక్స్ లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు నిర్వహించగా క్లేడ్ 1గా నిర్ధరణ అయ్యింది. ప్రపంచ 'ఆరోగ్య ఆత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్ 1బీ' స్ట్రెయిన్‌గా దీన్ని గుర్తించారు. అయితే, ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## డిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు

(మొదటి తరువాయి)

వనవాసానికి వెళ్లినప్పుడు.. భరతుడు పాలించాల్సి వచ్చింది. సింహాసనంపై రాముడి పాదుకలు ఉంచి రాజ్యాన్ని ఏలాడు. ఈ కుర్చీ అరవింద్ కేజ్రీవాల్‌ది. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో దిల్లీలో మళ్లీ ఆయన అధికారాన్ని చేపడతారని విశ్వసిస్తున్నాను. ఆయన తిరిగివచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుందని ఆతిశీ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించ దంతో..రెండు రోజుల క్రితం ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్‌రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు. దీనికిముందు ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ..దిల్లీ ప్రజలు ఎన్నికల్లో తీర్పు ఇచ్చేవరకు తాను ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోనని కేజ్రీవాల్ అన్నారు. అయితే గత ఎన్నిల్లో ప్రజల తీర్పు మేరకు ఈ ఐదు సంవత్సరాల పాటు ఆ కుర్చీ ఆయనకే చెందుతుంది. వచ్చే ఎన్నికలు జరిగేవరకు మాలో ఒకరు కుర్చీలో కూర్చుంటారు. రాముడు లేనప్పుడు(రామాయణంలో) భరతుడు అయోధ్యను ఎలా పాలించాడో, మాలో ఒకరు దిల్లీకి సీఎంగా ఉంటారని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## కులగణన పేరు చెబితేనే ప్రధానికి భయం

(మొదటి తరువాయి)

ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా - రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము' అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు.

## జర్నలిజం విలువలకు కట్టుబడి ఉండాల్సిందే

(మొదటి తరువాయి)

తదితరాలకు, నియమ నిబంధనలు,అనుసరించాల్సిన విధివిధానా లపై, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పాల్గొని పలు సూచనలు చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు,యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ / బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపునకు అనుసరించాల్సిన అంశాల పై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలు అయినందున వాటిని అమలుపర్చాల్సిన కర్తవ్యం యూట్యూబ్ చానెల్స్ పై ఉందని సమావేశం అభిప్రాయబడింది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. ఇంకా దీనిపై నిర్దిష్ట చర్యలు జరపడానికి మరిన్ని చర్చలు జరపాలని, రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్ఠిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది.

# భారత్‌కు చెందిన పురాతన వస్తువుల అప్పగింత

(మొదటి తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఆ దేశం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో 2వేలు బీసీఈ 19వేల సీఈ - వరకు అంటే 4వేళ ఏళ్ల పరిధిలోని యాంటిక్విటీస్ ఉన్నాయని భారత్ అధికారులు తెలిపారు. ఇండియాకు రానున్న తూర్పు భారతంలోని టెర్రకోట బొమ్మలు, కళాకృతులు; ఇతర ప్రాంతాల్లోని రాతి, లోహ, కలప, ఐవరీ శిల్పాలు.. త్వరలోనే వీటిని భారత్‌కు తరలించనున్నట్లు విదేశాంగ శాఖ అధికారులు ప్రకటించారు. కాగా క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించు కోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లక్రితం ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు. క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచానికి మేలు జరిగేలా ఇంకా సమర్థంగా పనిచేయాలని నిర్ణయించాం అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అంతకు ముందు ఆయన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ ఈవెంట్'లో మాట్లాడుతూ.. ఇండో-పసిఫిక్ రీజియన్ దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గుర్తింపు, చికిత్సకు భారత్ తరఫున రూ.62.61 కోట్ల(7.5 మిలియన్ డాలర్ల)ను అందజేస్తామని ప్రకటిస్తూ.. తమ లక్ష్యం 'ఒక భూగోళం.. ఒక ఆరోగ్యం' అంటూ నినదించారు. ఈ రీజియన్‌లోని దేశాలకు 4 కోట్ల డోసుల క్యాన్సర్ టీకాలను అందజేస్తామన్నారు. క్వాడ్ దేశాధినేతల తదుపరి సదస్సు వచ్చే ఏడాది భారత్‌లో జరగనుంది. నాలుగేళ్ల క్రితం ఈ సంస్థ ఆవిర్భవించగా.. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు.

# తిరుమల ఆలయంలో శాంతిహోమం

(మొదటి తరువాయి)

పండితులు, అర్చకులు హోమం నిర్వహించారు. ముందుగా మహాశాంతి యాగం, వాస్తు హోమం నిర్వహణ జరిగింది. కాగా శ్రీవారికి నిర్వహించే ఆర్జితసేవలకు ఆటంకం కలగకుండా ఒక్కరోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయించారు. ప్రస్తుతం మహాశాంతియాగం ముగియగా.. పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంతో పాటు వకుళ మాత పోటు, లడ్డు పోటు, బూంది పోటు, ప్రసాద విక్రయశాలల్లో అర్చకులు సంప్రోక్షణ చేపట్టారు. ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం తితిదే ఈవో శ్యామలరావు, ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామి వారికి మహానైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం చేశాం. పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశాం. లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలొద్దు. పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయింది. మార్చిన నెయ్యితోనే ఆ తర్వాత ప్రసాదాలు తయారుచేశాం. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతిహోమం, ప్రోక్షణతో తొలగుతాయని వేణుగోపాల దీక్షితులు అన్నారు. తిరుమలలో కలకలం రేపిన కల్తీ నెయ్యి దోషాన్ని గత నెల ఆగస్టులో సంప్రోక్షణతో పోగొట్టామని, భక్తులు ఎవరూ ఆందోళన చెందవద్దని టీటీడీ కార్యనిర్వహణాధికారి శ్యామలరావు వెల్లడించారు. తిరుమల ఆలయంలో నిర్వహించే అనేక కార్యక్రమాల్లో తెలుసో తెలియక జరిగే దోష నివారణకు ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తాం. ఇందులో భాగంగా ఆగస్టులోనే ఆలయంలో అన్న ప్రసాదపోటు, లడ్డూ పోటులో సంప్రోక్షణ చేశాం. అందులోని కృష్ణస్వామి మూర్తులకు పవిత్రాలను సమర్పించాం. కల్తీ నెయ్యి వలన ఏమైనా దోషాలు ఉండుంటే కూడా తొలగిపోయాయి. అయినప్పటికీ భక్తుల్లో నెలకొన్న ఆందోళన దృష్ట్యా ఆగమశాస్త్ర పండితులు, పెద్దజియ్యంగార్లను సంప్రదించిన తర్వాత సీఎం చంద్రబాబు శ్రీవారి ఆలయంలో ఒకరోజు శాంతి హోమం నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు.

# కూల్చివేతల పై హైకోర్ట్ స్టే

(మొదటి తరువాయి)

పై హైకోర్ట్ స్టే విధించింది. 2014లో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై దుర్గం చెరువు పరిసర నివాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యంతరాలను లేక్ ప్రొటెక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకోవాలని హైకోర్ట్ పేర్కొంది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎఫ్‌టీఎల్ బాధితుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. వారంలోపు చెరువుల పరిరక్షణ కమిటీ ముందు హాజరై అభ్యంతరాలను చెప్పాలని బాధితులకు సూచించింది. 6 వారాల్లోపు ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోమని జీహెచ్ఎంసీ తెలిపింది. రికార్డుల ప్రకారం దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 65 ఎకరాలు మాత్రమే ఉందని.. అధికారులు 160 ఎకరాలు అని చెప్పడం సరైందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ 4న లేక్ ప్రొటెక్షన్ కమిటీ ముందు దుర్గం చెరువు పరిసర నివాసితులు హాజరు కావాలని కోర్ట్ తెలిపింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 4 నుంచి ఆరు వారాల లోపు తుది నోటిఫికేషన్ జారీ చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు లేక్ ప్రొటెక్షన్ కమిటీకి హైకోర్టు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ పరిణామంతో దుర్గం చెరువు పరిసర నివాసితులకు ఊరట దక్కినట్టు అయ్యింది. కాగా జెట్ స్పీడ్‌లో హైడ్రా బుల్డోజర్లు దూసుకెళు తున్నాయి. జూన్ 26 నుంచి కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చి వేసింది. ఆక్రమణలకు గురైన 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కబ్జా చేస్తూ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. వెంటనే రంగంలోకి దిగి హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. హై రీచ్ జా క్రషర్స్‌తో పాటు జేసీబీలతో, బుల్డోజర్లతో కూల్చి వేతలు చేపట్టారు. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు పెంచింది. అమీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. 17 గంటలపాటు నాన్ స్టాప్ గా ఇళ్లులు, భవనాలు, అపార్టుమెట్లు కూల్చివేసింది. అలాగే ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పటేల్ గుడాలో 16 విల్లాలు కూల్చివేసింది. సోమవారం తెల్లవారుజాము ఒంటిగంట వరకు కూల్చివేతలు కొనసాగాయి. హైడ్రా ఏర్పాటు తర్వాత తొలిసారిగా డే అండ్ నైట్ కూల్చివేతలు జరిగాయి. అక్రమ నిర్మాణాలకు అనుకొని ఉన్న పక్క ఇళ్లకు డ్యామేజ్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా 17 గంటలపాటు హైరిస్క్ ఆపరేషన్ కొనసాగించి రికార్డు క్రియేట్ చేసింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రెండు వారాలపాటు కూల్చివేతలకు తాత్కాలిక విరామం ప్రకటించిన హైడ్రా.. తిరిగి తన పనిని మొదలుపెట్టింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై మరోసారి కొరడా ఝుళిపించింది. ఏకకాలంలో కూకట్‌పల్లిలో, అమీన్‌పూర్ మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నేలమట్టం చేసింది.

# ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం

(మొదటి తరువాయి)

లక్ష్మారెడ్డి ఇంటి మీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మొన్న సిద్దిపేటలో నా కార్యాలయం మీద దాడి కావచ్చు, హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, రాష్ట్రంలో గూండాయిజం రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతుంది అని హరీశ్‌రావు తెలిపారు.తెలంగాణకున్న మంచి పేరును మంటగలిపి.. ఈరోజు బీహార్‌లాగా తెలంగాణను మారుస్తున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నిన్న సునీతా లక్ష్మారెడ్డి ఇంటిమీద జరిగిన దాడి కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సాహంతో జరిగిన దాడి అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతిపక్షాల మీద దాడి చేసే విధంగా ప్రోత్సహించినట్లు ఉన్నాయి. ఎమ్మెల్యే నివాసంలో లేనప్పుడు ఉద్దేశపూర్వకంగా దాడి చేయాలని, ఎమ్మెల్యే ఇంటి ముందు పటాకులు కాల్చడం, ఇంట్లోకి పటాకులు విసరడం ఇంట్లో ఉన్న వారిపై దాడి చేయడం హేయమైన చర్య అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అప్పుడే ఎస్పీ, ఐజీతో మాట్లాడాను.. వెంటనే కాంగ్రెస్ గూండాలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దాడి చేశారన్న విషయం వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నది. అంతే కాకుండా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌పై కూడా దాడి చేసే ప్రయత్నం చేశారు. హెడ్ కానిస్టేబుల్ చేతిలోని ఫోన్ లాక్కొని నెట్టేస్తే, ఆయన కింద పడిపోయాడు. పోలీసులపై దాడి జరిగినా కేసు నమోదు చేయడం లేదు. కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. దేశంలో తెలంగాణ పోలీసులు అంటే మంచి పేరు ఉండేది కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి పోలీసులను చెడగొడుతున్నారని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. పోలీసు అధికారులు ఒక విషయం గుర్తుపెట్టుకోండి ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి శాశ్వతం కాదు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది.. ఏనాడైనా ఎమ్మెల్యేల ఇంటిపైన దాడి జరిగిందా? ఫిర్యాదు ఇచ్చిన 24 గంటల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయి. కాంగ్రెస్ గూండాల రాజ్యంలో ఎఫ్ఐఆర్ ÷ల్ చేయరు.. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయరు. వెంటనే గోమారంలో దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను అరెస్ట్ చేయాలి. దాడిని ప్రోత్సహించిన వారిపై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌కి కూడా వెళ్తాం. దాడి చేసిన వారికి శిక్ష పడేదాకా వదిలిపెట్టం అన్నారు.

# వరంగల్ నగర అభివృద్ధిని విస్మరించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

-అండర్ డ్రైనేజీ,అంతర్గత రోడ్లను పటిష్టంగా ఏర్పరచాలి
-పేదల ఇండ్లను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలి
-నగరాభివృద్ధికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి
-ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని, జనాభాపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరం అనేక సమస్యలతో సతమతమవుతుందని, పాలకులు మారిన ప్రజా సమస్యలు తగ్గడం లేదని ప్రజా పోరాటాలే సమస్యలకు పరిష్కారం చూపుతాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) వరంగల్ నగరంలోని కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోట ఏరియా జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ ఎగ్గని మల్లికార్జున్ అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అనేక త్యాగాలు, ఆశలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో వరంగల్ నగర ప్రజలకు ఒరిగింది శూన్యమని అన్నారు. కేవలం ఎన్నికల హామీలతో ప్రజలను మభ్యపెడుతూ అధికారం చేపట్టాక కేంద్రంలోని మోడీ,రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు గత ప్రభుత్వం వలె హామీలను అమలు చేయకుండా వరంగల్ నగర సమస్యలను విస్మరిస్తున్నారని అన్నారు.ఈ గ్రామంలో నగర ప్రజలు అంతర్గత రోడ్లు అండర్ డ్రైనేజీ సిస్టం సరిగా లేక అనేక అవస్థలు పడుతున్నారని, దాంతోపాటు వేలాదిమంది పేదలు తలదాచుకోవడానికి తమ స్థాయిలో ఇల్లు నిర్మించుకుంటే వాటిని రెగ్యులర్ చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని,మరోవైపు కనీసం ఇంటి స్థలాలు లేక కిరాయిలు కట్టలేక అవస్థలు పడుతున్న ప్రజలకు ఇంటి స్థలాలు,ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పినా...ఆచరణలో అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. గత ఎన్నికల ముందు వరంగల్ నగరాన్ని తెలంగాణలోనే హైదరాబాద్ తర్వాత పెద్ద పట్టణంగా తీర్చిదిద్దామని గత కేసీఆర్ వలే హామీ ఇచ్చిన ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా గత ప్రభుత్వానికి తగిలిన గుణపాటాన్ని గుర్తుతెచ్చుకొని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి వరంగల్ నగర ప్రజల సమస్యలను పరిష్కరించి, సమగ్ర అభివృద్ధి చేపట్టాలని డిమాండ్ చేశారు.లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, ఏరియా కార్యదర్శి ఐతం నాగేష్,జిల్లా కమిటీ సభ్యులు అప్పనపురి నరసయ్య, స్థానిక నాయకులు ఆడెపు శంకర్, మార్కండేయ కృష్ణ, ఆడెపు గణేష్, కొమ్మినేని రాజేందర్,దార శివ, దొంతుల రాజేందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు, రోగులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి.

-ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ పేసెంట్స్ తో మాట్లాడారు. అనంతరం సిబ్బందిని కలిసి ఉదయాన్నే ఓపి ఉండటం వలన పేసెంట్స్ దూరప్రాంతాల నుంచి వచ్చి వైట్ చేస్తుంటారు. కావున సిబ్బంది సమయ పాలన పాటించాలి 10 గంటల వరకు ప్రతిఒక్కరూ అందుబాటులో ఉంటూ వారికి త్వరగా వైద్యం అందేలా చూడాలి అని అన్నారు.ముఖ్యంగా హాస్పిటల్స్ కి వచ్చిన గర్భిణీ మహిళలకు, ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలి. వారిని ఎక్కువ సమయం వెయిటింగ్ చేయించకూడదు అని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మృత్తుల పార్థివదేహాలకు నివాళులర్పించిన

-నల్లమోతు సాంబశివ రావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** మాడ్గులపల్లి మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన నీరుడు ఆశీర్వాదం సోమవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. అదేవిధంగా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ నిమ్మల మహేష్ ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు . విషయం తెలుసకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సోదరుడైన నల్లమోతు సాంబశివ రావు ఆశీర్వాదం,నిమ్మల మహేష్ పార్థివదేహాలను సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్,చిర్ర మల్లయ్య యాదవ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, కాట్రగడ్డ రాజగోపాల్ రావు, మారుతి వెంకట రెడ్డి, నక్క నాగరాజు,జనార్ధన్, గౌరు శ్రీనివాస్, ఎలకాని రమణ, రేగురి రాము, శ్యామ్, తదితరులు ఉన్నారు..

# కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడిగా ఈర్ల రాజేందర్



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ 14వ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఈర్ల రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సోమవారం ఎన్టీఆర్ నగర్ గ్రామ కమిటీ హాల్ వద్ద కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్,డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ తోపాటు అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా ఈర్ల రాజేందర్ అధ్యక్షునిగా ఈర్ల రాజు, ఉపాధ్యక్షులుగా ఆర్మూర్ కుమార్,బొల్లం రవి,ఓర్సు అంజయ్య ప్రధాన కార్యదర్శిగా పిట్ట నగేష్ సహాయ కార్యదర్శిలుగా పోతరాజు ప్రవీణ్, కొమ్ము వినయ్, కోశాధికారిగా ల్యాగల బిక్షపతి ప్రచార కార్యదర్శిగా సంకేసి వీరస్వామి,నిడుకొండ రాజబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాంగ్రెస్ మహిళా కమిటీ అధ్యక్షురాలుగా ఎస్కే సైజాజి, ఉపాధ్యక్షురాలు ఎండి నజీమా,బొల్లం భాగ్య, ప్రధాన కార్యదర్శిగా మారుపాటి ఏలేంద్ర,సహాయ కార్యదర్శి, తౌటిరెడ్డి పుష్ప,భూతం రజిత, కోశాధికారి దుర్సోజు రేవతి,ప్రచార కార్యదర్శి ధరావతు పిరమ్మ, బోద్దుల సరిత,ఉడుత త్రివేణి, నోనవతు రమ్య కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక అధ్యక్షులు కస్తూరి భరత్, ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీకాంత్,జక్కుల ప్రశాంత్,తరాల ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి బొజ్జ కిరణ్, సహాయ కార్యదర్శిగా గోదాసి పూర్ణచందర్,ఎండి అస్లాం కోశాధికారిగా పిట్ట సుధీర్, ప్రచార కార్యదర్శి గవ్వ అక్షయ్,ఆర్గనైజర్ నాటకం రజినీకాంత్ సోషల్ మీడియా ఎండి జావిద్ కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

# కేంద్ర,బిజెపి ప్రభుత్వ ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతికటిద్దాం

-జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** సోమవారం రోజున కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కేసముద్రం స్టేషన్ లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సెంటర్లో కార్మికుల చట్టాలు నాలుగు లేబర్ కోడ్ ప్రతులను సిఐటియు ఆధ్వర్యంలో దగ్నం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ 2019లో వేతనాల కోడ్,2020లో ఐ ఆర్ కోడు,ఓఎస్హెచ్ కోడ్ సామాజిక భద్రత కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడులను కేంద్ర,బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిందనీ,అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు చేర్చి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ,స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందనీ ఆరోపించారు.పార్లమెంటులో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాస్తుందని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్ లు రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు,సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బీజేపీ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడ పోతుందని అన్నారు.2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వామపక్షాలు ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోడ్ లను వ్యతిరేకించినప్పటికీ బిజెపి కార్మిక వర్గానికి ద్రోహం చేయడానికి నిశ్చయించుకున్నదనీ ధ్వజమెత్తారు.దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్ కు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయనీ,కొన్ని రాష్ట్రాల్లో అమలులోకి తెస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇవి కార్మికవర్గ హక్కులకు ఉరితాల్లుగా మారిన ఈ లేబర్ కోడులను దేశవ్యాప్తంగా కార్మిక వర్గం,రైతాంగం వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 23న బ్లాక్ డే పాటించాలని కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల నిర్ణయించాయన్నారు.ఎ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు,సమ్మె హక్కు,పని గంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులను భంగం కలిగించే ఈ నాలుగు లేబర్ కోడులు విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సుంచు శ్రావణ్,లింగాడపు యాకయ్య,దుర్గం ఏసు తాళ్ల వెంకన్న,దైద తిరుపతయ్య,దుర్గం వెంకన్న,మైదం పవన్,తేళ్ల సంజీవ,వంతాడుపుల లలిత,కొంగర కవిత,పోలేపాక యాకమ్మ,ఆకుల సందీప్,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను,నరేష్,స్కావెంజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలలో శ్రీ వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ






**తరంగాలు/ ప్రతినిధి' కేసముద్రం:** త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రజ్ఞా వికాస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మండలంలోని శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు నలమాస లాసశ్రీ,ఉట్కూరు సాక్షర,బీరెల్లి ఓం సాయి,గోవింద శ్రీవిద్య లు ప్రథమ,ద్వితీయ స్థానాలు,చిత్రలేఖనంలో దేవరాజు ఆనంద్,నిహారికలు ప్రథమ ద్వితీయ స్థానాలు పొందినట్లు పాఠశాల గరస్పాండెంట్ చిర్ర యకాంతం గౌడ్ తెలిపారు.శనివారం హైదరాబాదులోని ముచింతల్ లో త్రిదండి చిన్న జీయర్ స్వామీజీ చేతుల మీదుగా విద్యార్థులు ప్రశంసా పత్రాలను,నగదు బహుమతిని స్వీకరించినట్లు యాకాంతం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్,గడ్డమీది నవీన్ కుమార్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ స్కూల్ యాజమాన్యం య్నెక్క దాతృత్వం



**రంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేటకు చెందిన ముత్యాల కుమార్ సెయింట్ ఆన్స్ స్కూల్లో వ్యాన్ డ్రైవర్గా పనిచేసిన ముత్యాల కుమార్ చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని సోమవారం రోజు వారి పార్థివదేహానికి నివాళులర్పిస్తూ, అతని యొక్క మంచి మనసు, కష్టించే తత్వాన్ని, గుర్తించి క్రమశిక్షణ గల వ్యక్తి అని తెలియపరుస్తూ తన వంతు సహాయంగా కుమార్ ఇద్దరు పిల్లలకు 10వ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్ వరకు, తమ యొక్క స్కూల్లో ఎలాంటి ఫీజు లేకుండా బస్సు ఫీజు లేకుండా చదివిస్తానని, సెయింట్ అన్స్ స్కూల్ ప్రిన్సిపల్ మరియన్న, విజయలు హామీ ఇవ్వడం జరిగింది. తక్షణ సహాయంగా 5000/- రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది.

## ఆత్మకూరు పాత పట్టణంలోని గణనాధుని దర్శించుకున్న గొంగిడి మహేందర్ రెడ్డి



తరంగాలు, ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పాత పట్టణంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుని డిసిసిబి మాజీ ఛైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ కమిటీ వారు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ అధ్యక్షులు లోడి మహేష్, ప్రధాన కార్యదర్శి చేపురి సాయి, కమిటీ సభ్యులు రంగ శ్రీను,మల్ల క్రాంతి, తొండల అనిల్,కోరే మహేష్, పంజాల రాజు, పబ్బతి అశోక్, నాతి సాయి ప్రసాద్, లోడి ప్రదీప్, ప్రమోద్,పరుషరములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ వంతుగా స్వచ్ఛత కార్యక్రమాన్ని పాటించాలి

**-సేవా మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి**



తరంగాలు, ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 02 వరకు సేవా మహా యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బొడ్రాయి దగ్గర స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ మన పరిసరాలను మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మన దేశం మనం అందరం బాగుంటాం అని పిలుపునివ్వడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ వంతుగా స్వచ్ఛత కార్యక్రమాన్ని పాటిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలి ఇంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, కిసాన్ జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు నాగం సత్తిరెడ్డి, టౌన్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, పరకాల రాంబాబు, బండారి సాయి, తదితరాలు పాల్గొన్నారు.

## బిసి హక్కుల పోరాటం కోసం సమావేశం ఏర్పాటు

**-జస్టిస్ ఈశ్వరయ్య నివాసంలో**



తరంగాలు, ఆలేరు ఆర్సీ: హైదరాబాద్ లో జస్టిస్ ఈశ్వరయ్య నివాసంలో బీసీ హక్కుల పోరాటం కోసం ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి ,మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని 42%రిజర్వేషన్ కొరకు ఏర్పాటు చేయడం జరిగింది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



తరంగాలు, ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన సామ పాండురంగారెడ్డి వారి కుటుంబాన్ని సోమవారం రోజు పరామర్శించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసిసిబీ చైర్మన్, టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ ను అడ్డుకుంటాం...

**-సచివాలయం ముట్టడి కరపత్రాలను ఆవిష్కరించిన..**
**-దళిత బహుజన పార్టీ ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక సమితి మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ లింగాల జలపతి...**



తరంగాలు/ఉమ్మడి అదిలాబాద్ ప్రతినిధి : బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో ఎస్సి,ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా తెలంగాణ సచివాలయం ముట్టడి కార్యక్రమం కరపత్రాలనుదళిత బహుజన పార్టీ ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక సమితి మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ లింగాల జలపతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లింగాల జలపతి మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ క్రిమిలేయర్ అమలు కోసం ఏర్పాటు చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రుల కమిటీ రద్దు చేయాలన్నారు. సెప్టెంబర్ 30 న ఉదయం 11 గంటలకు సచివాలయం ఎదుట నిరసన ఆందోళన ముట్టడి కార్యక్రమం ఉంటుందని తెలిపారు.అనంతరం మధ్యాహ్నం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ దెశోధారక భవన్ లో సమితి అధ్యర్యంలో ప్రతినిదుల రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించడం జరుగుతుందని కృష్ణ స్వరూప్ తెలిపారు. రాష్ట్రంలో దళితులను రాజ్యాధికారం లోనికి రానీయకుండా అడ్డుకోవడం కోసమే వర్గీకరణ పేరుతో దళిత జాతుల పైన సామాజిక దాడి చేస్తున్నారని ఆరోపణలు చేసారు.గత పదేళ్లు గా ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక అభివృద్ధి నిధులు రెండు లక్షల కోట్ల రూపాయలు ఈ దోపిడీ మనువాద పాలకులు దోచుకున్నారని ఆరోపించారు.రాజ్యాంగం కల్పించిన విద్యా,ఉద్యోగ, ఉపాధి,జీవన సామాజిక హక్కులను కాంగ్రెస్,బీజేపీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు.వర్గీకరణ వద్దు రాజ్యాధికారం కావాలన్నారు.ప్రాణలైన అర్పిస్తాం.. వర్గీకరణ క్రిమిలేయర్ ను అడ్డుకుంటామని ప్రకటించారు.ఈ కార్యక్రమం లో మాలమహానాడు, ఉప కులాల నాయకులు చిప్పరి కరుణాకర్,పిట్టల ఈశ్వర్,నిచ్చకోళ్ల రాంచందర్,దుగుట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే బూడిద, కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల



తరంగాలు, ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన ముత్యాల కుమార్ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు అకాల మరణం చెందారు .ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ 5,000/-ల రూపాయలు ఆర్థికసాయం అందించారు. మరియు కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి 5,000/-ల రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఆవుల మల్లయ్య యాదవ్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి దుంప పరశురాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మేరుగు అంజయ్య గౌడ్,కర్రే ఐలయ్య ,కప్పే వెంకన్న, గ్రామ నాయకులు ముత్యాల సత్తయ్య, సుధాగాని స్వామి, తాల్లపల్లి నర్సయ్య , దుంప శివయ్య, దుంప లక్ష్మయ్య, యూత్ నాయకులు వాళ్ళం దాసుమదు,బూడిద మహేష్ పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి ,కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఇటీవల మృతి చెందిన సుగురు సోమయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించిన గొంగిడి మహేందర్ రెడ్డి



తరంగాలు, ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెపాడు గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ సుగురు సోమయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. మృతుని ఫోటో కి పూలమాలవేసి నివాళులర్పించిన ఆలేరు మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. అలాగే వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, బిఆర్ఎస్వీ సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్,కొత్తపల్లి పెట్టయ్య, నరసయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, కుసుమని సత్యనారాయణా, మాజీ వార్డ్ నెంబర్లు వడ్డబోయిన సుధాకర్, గజ్జెల్లి పరశు రాములు, ఆలంశెట్టి సురేష్,అలంశెట్టి పరశురాములు, కొత్తపెల్లి శంకరయ్య,ఆకుల వెంకయ్య, మిరియాల వెంకటేష్, గజ్జెల్లి జానీ, బోడ పట్ల మోహన్ రెడ్డి, కొత్తపెల్లి యాదగిరి, గజ్జెల్లి యాదగిరి,గజ్జెల్లి పరశురాములు, మండల నాయకులు, పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ చక్రవర్తి ది ముమ్మాటికి హత్యే

**-న్యాయం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం**
**-ఖమ్మం టూ టౌన్ పోలీసుల నిర్లక్షవైఖరి**
**-తాము చెప్పినట్టే పిర్యాదు రాయాలంటూ సిఐ వత్తిడి**
**-విలేకరుల సమావేశంలో మృతిని తండ్రి,బంధువులు ఆవేదన**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం, : మా కుమారుడు కళ్యాణ చక్రవర్తి ది ఆత్మహత్య కాదు ముమ్మాటికి హత్యేనని మృతిని తండ్రి మల్లినేని ప్రసాద్, బాబాయిలు మల్లినేని భాస్కర్, వెంకటేశ్వర్లు,మామయ్య వెంకటనారాయణ ఆరోపించారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మల్లినేని కళ్యాణ్ చక్రవర్తి (29) గతంలో ఖమ్మంలో ఉద్యోగం చేశాడు.ఆ సమయంలో తన స్నేహితులకు అప్పుగా 2.50 లక్షలు డబ్బులు ఇచ్చాడన్నారు.ఈనెల 15న ఇందిరానగర్లో గతంలో తాను కిరాయి కున్న రూమ్ దగ్గరకు డబ్బుల వసూళ్లకు వెళ్లి అడిగినప్పుడు ఇద్దరు బుల్లెట్ పై వచ్చి బెదిరించారని,బుల్లెట్ నంబర్ కూడా మాకు తెలుసని,నంబర్ కొందరు స్థానికులు చెప్పారని,కళ్యాణ్ చక్రవర్తిని కన్స్ట్రక్షన్ బిల్డింగ్ వైపు తరుముకుంటూ వెళ్లారని స్థానికులు తెలిపారని ఆరోపించారు.ఖమ్మం వచ్చిన కళ్యాణ్ చక్రవర్తి సాయంత్రం 4:15 గంటలకు కనస్ట్రక్షన్ జరుగుతున్న బిల్డింగ్ మీద నుండి పడి చనిపోతే రాత్రి 7:45 కి పోలీసులు సమాచారం ఇచ్చారని,అదికూడా మీడియా నీ అనుసరించకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని అన్నం శ్రీనివాసరావు ద్వారా మార్చురుకి తరలించారన్నారు.కానీ మృతుని తెల వెంట్రుకలు పైన అంతస్తులో గోడపై అతికి ఉన్నాయని,రెండు కాళ్లు,చేయి విరిగిపోయి ఉన్నప్పటికీ ఆత్మహత్యగా సృష్టిస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. కళ్యాణ్ చక్రవర్తి ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని,అప్పు తీసుకున్న వారి నుండి డబ్బులు వసూలు చేయడానికే ఖమ్మం వచ్చాడని అన్నారు.ఖమ్మం టూ టౌన్ లో ఆత్మహత్య కాదు ఇది హత్య అని ఫిర్యాదు చేయటానికి వెళితే అక్కడ సీఐ బాలకృష్ణ నేను చెప్పినట్టుగా ఫిర్యాదు రాసిస్తేనే ఫిర్యాదు తీసుకుంటామని చెప్పి ఫిర్యాదు తీసుకున్నారని ఆరోపించారు.ఇప్పటి వరకు ఎటువంటి విచారణ చేపట్టలేదని,మృతుని ఫోన్ కాల్ ఆధారంగా విచారం జరపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. తాము ఎంతటి న్యాయ పోరాటానికి సిద్ధమని,జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# రేషన్ డీలర్ల సమస్య పరిష్కారానికై నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో జరిగే సభను విజయవతం చేయాలి

**-మోటకొండూర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్**

తరంగాలు, ఆలేరు ఆర్సీ : రేషన్ డీలర్ల సమస్య పరిష్కారానికై నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో హైదరాబాద్ లో జరిగే సభను విజయవతం చేయాలి అని మోటకొండూర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సమస్య పరిష్కారానికై నేడు 24 వ తేదీ నాడు హైదరాబాద్ కు రేషన్ డీలర్లు అందరూ భారీగా తరలి రావాలని కోరారు. నేడు



సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిచే హైదరాబాదులోని పటాన్ చెరువు వద్ద జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో రేషన్ డీలర్లతో జరిగే సభకు మండలంలోని ప్రతి ఒక్క రేషన్ డీలర్ రావాలని మోటకొండూర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంత్రి నేరుగా మాట్లాడి డీలర్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ప్రతి ఒక్క రేషన్ డీలర్ కి 5000 రూపాయల గౌరవ వేతనంతో పాటు క్వింటల్ కు 300 రూపాయల కమిషన్ పొందే విధంగా అడుగులు వేయాలని , మరియు ఇతర సమస్యల పరిష్కారానికై, మండలంలోని రేషన్ డీలర్లు, అందరూ మన ఐక్యతను చాటుతూ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా కోరుతున్నానని మండలంలోని రేషన్ డీలర్లు అందరూ హాజరు కావాలని కోరారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రజా సమస్యలను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ,జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి లు కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.జిల్లా మత్సకారుల సహకార సంఘం సభ్యులు,జిల్లా కలెక్టర్ ను కలిసి ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు అన్ని సంఘాల పరిధిలోని జల వనరులలో లక్షలాది రూపాయల విలువైన చేప పిల్లలను వదలగా, అంతా కొట్టుకుపోవడం వల్ల కోట్లాది రూపాయల విలువైన సంపదను కోల్పోయామని, ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు అందజేయగా,జరిగిన నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.చింతకాని మండలం ప్రొద్దుటూరు ఎస్సీ కాలనీకి చెందిన తూడెం మరియమ్మ అనే రైతు తమ కుటుంబానికి ఉన్న 1,42,669 రూపాయల పంట రుణాలను రుణమాఫీ పథకం క్రింద మాఫీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వైరా మండల కేంద్రానికి చెందిన వి.డేవిడ్ బీసీ సంక్షేమ గురుకులంలో 5వ తరగతి ప్రవేశం కొరకు పరీక్ష రాయగా అశ్వరావుపేట లో సీటు వచ్చిందని, అమ్మా,నాన్న ఆరోగ్యం బాగా లేనందున అంత దూరం వెళ్ళలేక పోతున్నానని,దగ్గర్లోని బీసీ సంక్షేమ గురుకులాల్లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా,జిల్లా బీసీ అభివృద్ధి అధికారికి రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఓల్డ్ ఎన్టీఆర్ కెనాల్ కొరకు సేకరించిన 34.5 కుంటల భూమిని జేవిఆర్ ఓసి ప్రాజెక్టు 2 వారు తీసుకున్నందున భూమికి జారీ చేసిన అవార్డు ప్రకారం నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ నిర్వాసితులు దరఖాస్తు చేసుకోగా,భూ సేకరణ అధికారికి రాస్తూ తనిఖీ చేసి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పెద్దగోపతి గ్రామానికి చెందిన జి. కుమారి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం ప్రభుత్వ వైద్య అధికారుల చే మెగా ఉచిత వైద్య శిబిరం



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** గత కొద్ది రోజులుగా కాట్రపల్లి గ్రామ ప్రజలు , దగ్గు జలుబు జ్వరము వంటి సీజనల్ వ్యాధులతో అనారోగ్య సమస్యలతో, బాధపడుతూ ఉండగా .కేసముద్రం ప్రభుత్వ వైద్య అధికారుల చేత సోమవారం, కాట్రపల్లి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారులు పాల్గొని గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఈ వర్షాకాల సీజన్లో ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా ఏమైనా అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకుని తగు జాగ్రత్తలు తీసుకుంటూ డాక్టర్ను సంప్రదించి వైద్యం చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వైద్య సిబ్బంది ఎన్ఎములు ఆశ వర్కర్లు గ్రామ పంచాయతీ సెక్రటరీ సిబ్బంది గ్రామస్తులు మహిళలు వృద్ధులు అందరూ పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## గోత్తికోయ గ్రామాలలో వైద్య శిబిరాలు





**పినపాక/తరంగాలు** మారుమూల గ్రామాలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఇప్పలగుంపు, రావిశెట్టిగూడెం, తోగ్గూడెం గ్రామాలలో సోమవారం పినపాక ప్రభుత్వ వైద్యురాలు దుర్గ భవాని ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పినపాక ప్రభుత్వ వైద్యురాలు దుర్గ భవాని మాట్లాడుతూ ప్రజలందరూ పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఇండ్లలో మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. కాచిన వేడి నీటిని తాగాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, హెచ్ఈఓ హనుమంతు, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎమ్మెల్ హెచ్ పి ఎస్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి

**- డి.ఎస్.పి రవీందర్ రెడ్డి**



**పినపాక /తరంగాలు** మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి స్థానిక సీఐ వెంకటేశ్వరరావు ,ఎస్ఐ రాజ్ కుమార్ తో కలిసి గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. భూపతి రావు పేట గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ అనుమానత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అసాంఘిక శక్తులకు సహకరించి కేసుల పాలు కావద్దని సూచించారు. వలస ఆదివాసి గ్రామాల్లో సైతం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** హైదరాబాద్ లోని హోటల్ ట్రిట్రెండ్ లో ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ,ఇతర మంత్రులతో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీఎల్పీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకీ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

## గిరిజన కాలేజి బాలుర వసతి గృహ ప్రహరీగోడ నిర్మించాలి.

**-అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ కు వినతి పత్రం.**
**-టిఎస్ఎస్ఏ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యం.**
**-ప్రహరీ గోడ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు.**



**తరంగాలు/ఖమ్మం /** తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్వర్యంలో ,గ్రీవెన్స్ లో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ ను మేడమ్ ను కలసి గేరిజన బాలుర వసతి గృహం కి ప్రహరీ గోడ కట్టించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని ,టీఎస్ఎస్ఏ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యం కలెక్టర్ మేడమ్ ని కలసి వినతి పత్రం ఇచ్చి ప్రహరీ గోడ కట్టి విద్యార్థులకు ఆకతాయి ల నుండి రక్షణ కల్పించాలని కోరినారు . సత్యం , శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు ఎత్తివేయాలి

**-ప్రజల ఆందోళనకు సిపిఐ పూర్తి మద్దతు**
**-జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** ప్రజలు రోగాల బారీనపడేందుకు కారణమవుతున్న రాపర్తి నగర్ డంపింగ్ యార్డును వెంటనే ఎత్తి వేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ డిమాండ్ చేశారు. దాదాపు ఐదు కాలనీల పరిధిలోని వేలాది మంది ఇబ్బందులుపడుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని స్పందించకపోతే సిపిఐ పక్షాన ఆందోళనను ఉధృతం చేస్తామని తెలిపారు.నాలుగు రోజులుగా డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న స్థానికులకు సోమవారం దీక్షా శిబిరం వద్దకు చేరుకుని దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. నగరంలోని చెత్తను ఇక్కడకు తీసుకు వచ్చి వేయడం ద్వారా దుర్గంధం వస్తుందని డంపింగ్ యార్డు చుట్టూ ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్వాసకోశ వ్యాధులకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ప్రసాద్ తెలిపారు. ఆందోళనలు జరిగినప్పుడు అధికార యంత్రాంగం ముఖం చాటేయడం ఆ తర్వాత షరామామూలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రసాద్ ఆరోపించారు. డంపింగ్ యార్డు మార్చకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. మద్దతు తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మేకల శ్రీనివాస్ తదితరులు ఉండగా దీక్షల్లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడా వీరన్న, వివిధ పార్టీల నాయకులు పగడాల నాగేశ్వరరావు,గాలి క్రాంతి కుమార్, నాగాచారి, పాలడుగు నాగేశ్వరరావు, రాము,వెంకన్న, బానోత్ చందర్రావు, విజయ, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి,నల్లమోతు కోటేశ్వరరావు,శెట్టి రవీందర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. డంపింగ్ యార్డును నిరసిస్తూ జరిగిన ఆందోళనకు ఇడ్లీ గరం బండ్ల సంఘం, లంబాడ పోరాట హక్కుల సమితి తదితర సంఘాలు మద్దతు నిచ్చాయి.

## జాతీయ బీసీ సంఘం నూతన సభ్యుడిగా పెండ్యాల గౌతం



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ జాతీయ బీసీ సంఘం ప్రెసిడెంట్ సకినాల శంకర్. ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు. గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి రాజయ్య. కోశాధికారి కడలి శ్రీనివాస్ రావు. వైస్ ప్రెసిడెంట్ దేవులపల్లి ప్రభాకర్. ఆర్గనైజింగ్ సెక్రటరీ జమాల్పూర్ నర్సోజి. నాయకుల సమక్షంలో పలుగురిని మందమర్రి మార్కెట్లో నూతన సభ్యులుగా బీసీ సంఘం లోకి ఆహ్వానించడం జరిగింది. పెండ్యాల గౌతమ్ చారి. వడాల సత్తయ్య. కోలా రాజిరెడ్డి సభ్యులను సంఘంలోకి కండువా కప్పి ఆహ్వానించి ధ్రువీకరణ పత్రం అందజేశారు.

# సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

**-ఎస్సై రాజ్ కుమార్**



**పినపాక/తరంగాలు** ప్రతి ఒక్కరికీ సైబర్ నేరాలపై అప్రమత్తతతో పాటు అవగాహన కలిగి ఉండాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజకుమార్ సూచించారు.సోమవారం ఆయన ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ సైబర్ క్రైమ్, మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలను వివరించారు. ముఖ్యంగా ఫేక్ లోన్ యాప్ ద్వారా, సామాజిక మాధ్యమాల్లో లింక్లను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం, ఆన్లైన్లో జాబ్స్ ద్వారా, వర్క్ ఫ్రం హౌం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చంటూ వివిధ రకాలుగా మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కావున జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని సూచించారు. అత్యాశకు వెళ్లి మోసపోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. యువత మత్తుపదార్థాలకు బానిస కాకూడదని, వాటివల్ల జీవితం నాశనమవుతుందని తెలిపారు. కావున, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, అలాగే మీ చుట్టుపక్కల తెలిసిన వ్యక్తులు గాని, స్నేహితులు గాని ఎవరైనా మత్తుపదర్థాలకు బానిసైనట్టు తెలిసినా, రవాణా, అమ్మకం, వినియోగం గురించి ఎటువంటి సమాచారం వున్నా దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్లో గానీ, 19725, 1005, 1930 కు సమాచారం అందించాలని కొరారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన కొరవి పరమేష్ పటేల్




**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** సోమవారం రోజు హైదరాబాద్ లోని గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య,వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఆధ్వర్యంలో భారీ ఎత్తున జిల్లా యువజన కాంగ్రెస్ మరియు మాజీ ఎన్ ఎస్ యు ఐ నాయకులతో భారీ ఎత్తున తరలి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి పరమేష్ పటేల్.ఈ కార్యక్రమంలో,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ ఎన్ ఎస్ యు ఐ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి మున్సిపాలిటీ చట్టబద్ధతపై సవాలు

**-గ్రామ పంచాయతీగా పునరుద్ధరణకు పిటీషన్ దాఖలు**






**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్** మందమర్రి మున్సిపాలిటీకి చట్టబద్ధత లేదని పేర్కొంటూ,రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేయడాన్ని సవాల్ చేస్తూ, మందమర్రి ఎన్నికల సాధన జేఏసీ హై కోర్టులో పిటీషన్ దాఖలు చేసింది.ఈ పిటీషన్ కస్తూరి శ్రీనాథ్ చారితో పాటు 13 మంది సభ్యులు,అడ్వకేట్ జెల్ల శ్రీకాంత్ ద్వారా సమర్పించబడింది.సీనియర్ అడ్వకేట్ రవీందర్ రెడ్డి ఈ కేసులో వాదనలు వినిపించారు. విచారణ స్వీకరించిన చీఫ్ జస్టిస్ అలోక్ రాధే, జస్టిస్ జె. శ్రీనివాస్ రావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి, వివరణ ఇవ్వడానికి రెండు వారాల గడువు కేటాయించింది.

# పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**
**-యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి మంగళవారం పంట పొలాలకు నీళ్లు అందించాలి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మంగళవారం నాడు రైతులకు సాగునీరు అందజేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం మంత్రి పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పరిశీలించి జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే పునరుద్ధరణ పనులు పూర్తి చేసి రైతులు ఇబ్బంది పడకుండా మంగళవారం నాటికీ సాగునీరు అందించాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.పనుల పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్,ఇఇ అనన్య, అధికారులు,తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ

**-ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**
**-సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్,ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్,విధులకు వైద్యులు,సిబ్బంది సకాలంలో హాజరు కావాలని,ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఓ.పి.,ఫార్మసీ,తల్లి పాల కేంద్రం, వార్డులు పరిశీలించారు.రోగులతో మాట్లాడి, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్యాధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పొరేటర్





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** సోమవారం రోజు హైదరాబాద్ లోని గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య,వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఆధ్వర్యంలో భారీ ఎత్తున జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులతో భారీ ఎత్తున తరలి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ దిడ్డి నాగరాజు.ఈ కార్యక్రమంలో అవినాష్, మణి, శరత్,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కూసుమంచి మండల కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి మాదాసు ఉపేందర్**



**తరంగాలు /పాలేరు ఆర్సీ:-** సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ త్రాగునీరును వేడి చేసి,చల్లార్చి వడపోసుకుని త్రాగాలని,ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు,ఇంటి చుట్టూ నీరు నిలువ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని కూసుమంచి మండల కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి మాదాసు ఉపేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు

# ఈ దివ్యాంగునికి వరద సాయం ఏది...?

**-వరద సాయం అందక దివ్యాంగుడు ఎదురుచూపు**
**-వర్షాలకు ఉపాధి కోల్పోయిన దివ్యాంగుడు**
**-కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు ఎలుగు వెంకన్న**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం స్టేషన్ అంబేద్కర్ సెంటర్లో గుమ్మి (డబ్బా) దుకాణం వరద నీటిలో మునిగినష్టపోయాను. నిరుపేద దివ్యాంగుడినైన నాకు ప్రభుత్వం అందించిన నష్టపరిహారం అందలేదని సోమవారం దివ్యాంగుడు ఎలుగు వెంకన్న జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ ల్లో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లడుతూ కేసముద్రం స్టేషన్ లో గత నేను 20 ఏళు ్లగా కేసముద్రం స్టేషన్ అంబేద్కర్ సెంటర్లో డబ్బా గుమ్మిని ఏర్పాటు చేసుకొని అందులో సౌండ్ బాక్సులను కిరాయికి ఇవ్వడం, ఫొటో ఫ్రేమ్లు, పూజా సామగ్రిని విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నాను. గతంలో చెరుకు మిషన్లో పడి నా చేతి వేళ్లు తెగిపోయాయి.ఈనెల 1న కురిసిన భారీ వర్షాలతో కేసముద్రం స్టేషన్ అంబేద్కర్ సెంటర్లో గుమ్మీలన్నీమునిగిపోయాయి. నా గుమ్మి కూడా మునిగిపోయి నా సామాగ్రి పూర్తిగా తడిచిపోయి తీవ్రంగా నష్టపోయాను. డబ్బా దుకాణంలోకి ఐదు అడుగుల ఎత్తునీటిప్రవాహంవచ్చిదుకాణంలోని అన్నిఅప్లిఫైర్లు, సౌండ్ బాక్సులు పూర్తిగా తడిచి రూ. 2లక్షల నష్టం వాటిల్లింది.ఇటీవలె ప్రభుత్వం వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించగా నాకు ఆ సహాయం అధికారి అందించ లేదు. నిజమైన బాధితుడినైన నాకు ప్రభుత్వం సహాయం అందలేదు. కావున దయామయులైన తమరు స్పందించి నాకు ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ ను వేడుకున్నానని తెలిపారు.

## అక్రమముగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత

**-కేసు నమోదు చేసిన పర్వతగిరి ఎస్ఐ బి. ప్రవీణ్ కుమార్**




**తరంగాలు/పర్వతగిరి:** పర్వతగిరి మండలములోని ఆకేరువాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పై రాయపురం రమేష్ ఓనరు,రాయపురం ప్రశాంత్ ఓనరు,మాడుగుల రాజు ఓనరు,అరుణ్ రాజ్ డ్రైవరు పర్వతగిరి పోలీస్ అట్టెంప్ట్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని పర్వతగిరి ఎస్ ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఎస్.ఆర్.నాయక్ నగర్ బస్ స్టాప్ పునర్నిర్మాణం



**కుత్బుల్లాపూర్, తరంగాలు** అపురూప కాలనీలోని జనప్రియ సాయిని అపార్ట్మెంట్ దగ్గర ఉన్న ఎస్.ఆర్.నాయక్ నగర్ బస్ స్టాప్ దారుణంగా మారడంతో, రామ్ సేవ సభ్యులు మరియు కాలనీ ప్రెసిడెంట్ సహకారంతో బస్ స్టాప్ సమీపంలో ఉన్న చెత్తను మొత్తం జిహెచ్ఎంసి వారి సహకారంతో శుభ్రం చేయించారు. అక్కడ ఎటువంటి డంపింగ్ వేయకూడదని ఫ్లెక్స్ వేయడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉన్న బస్ స్టాప్ సద్వినియోగం చేసుకోవాలని రామ్ సేవ సభ్యులు మరియు కాలనీ ప్రెసిడెంట్ తమ మాటల్లో వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్, సొసైటీ మెంబర్స్, మరియు రామ్ సేవ సభ్యులు పాల్గొన్నారు.

## పొగొట్టుకున్న మూడు పోన్లు అప్పగింత

**-కూసుమంచి పోలీస్ టెక్ టీం ఆపరేటర్ తేజావత్ రమేష్**



**తరంగాలు /పాలేరు ఆర్సీ:-** వివిధ ప్రాంతాలనుంచి రికవరీ చేసి బదితుడికి అందచేసిన కూసుమంచి పోలీస్.
1.అంగోత్ మధు, ఖమ్మం .
2. గుగులోత్ వీరన్న ,రాంపురం తండ .
3. కే. శ్రీకాంత్ , గట్టుసింగారం. గ్రామాలకు చెందినా వక్తులు తమ వివిధ రకాల ఫోన్లను , వివిదతెదిలలో పోగొట్టుకోనగా, వాటిని కూసుమంచి పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇవ్వగా, పోలీస్ వారి సిఇఐఆర్ పోర్టల్ నందు అప్లై చేసి, పోలీసు వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, టేక్ టీం అపరేటర్ అయిన పిసి -3003- తేజావత్ రమేష్ ఎంతో కష్టపడి, ఎంతో చాకచక్యంగా వ్యవహరించి పోగొట్టుకున్న ఫోన్ ను, ఇక దోరకకదు అని అనుకున్న ఫోన్ ను కనిపెట్టి బాదితుడికి పోగొట్టుకున్న ఫోన్ ను కూసుమంచి పోలీస్ వారు బాధితుడికి అప్పగించడం జరిగింది. తద్వారా బాధితులు ఆనందాన్ని వ్యక్త పరచి, పోలీసు వారికీ కృత్ఞతలు తెలియ జేసినారు.

# ఈనెల 25వ తారీకు హైదరాబాద్ లో జరిగే కులగణన మార్చ్ ను విజయవంతం చేయండి

**-బీసీ కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి..**
**-కులగణన చేస్తారా... లేదంటే కుర్చీలు ఖాళీ చేస్తారా....**
**-బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్..**



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :- తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్. ఇచ్చిన పిలుపుమేరకు వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని మహా ర్యాలీనీ విజయ ప్రదం చేయాలని నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 25న తారీకున హాలో బీసీ... చలో హైదరాబాద్... కుల గణన మార్చ్ సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు జరిగే మహార్యాలీలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం గ్రామ, మండల, నియోజకవర్గ పాటు వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు అదే విధంగా అనుబంధ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పార్టీలకతీతంగా బీసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కుల గణన మార్చ్ ను విజయవంతం చేయాలని. పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే సమగ్ర కులగణన ను చేపట్టి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42% శాతానికి పెంచుతామని కామారెడ్డి లో బీసీ గర్జన సభ పెట్టి బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అంతేకాకుండా తమ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరిచిందని అనుకున్నట్టుగానే బీసీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తు చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జనవరిలో రాహుల్ గాంధీని కలిసి తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే సముద్ర కులదలన చేపట్టాలని కోరడం జరిగిందని అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా కలవడంతో వారం రోజుల్లోనే రాష్ట్ర మంత్రి వర్గంలో తీర్మానం చేయడం వెనువెంటనే ఫిబ్రవరిలో జరిగింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీ బిల్లు పెట్టి ఏకగ్రీవ తీర్మానం చేసి జీవో నెంబర్ 26 ను విడుదల చేసి 150 కోట్ల బడ్జెట్ కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చెప్పిన విధంగా మీరు కులగణన చేస్తారా... లేదంటే మీ కుర్చీలు ఖాళీ చేస్తారా... అని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి కుమార్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శులు ఓడపెల్లి రమేష్ మేర, శీరంశెట్టి రాజేందర్, బేతి భాస్కర్, గాండ్ల శ్రీనివాస్, నెక్కొండ మండల నాయకులు మఠ్రి క్రాంతి కుమార్, కొలిపాక సుధాకర్ లతో పాటు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## వర్ష నష్టం భాదితులకు నష్టపరిహార చెక్కుల పంపిణీ

**-కౌన్సిలర్ సాదేఖా బేగం ఖాదర్**





తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి మిర్యాలగూడ గత నెల కురిసిన భారీ వర్షాల వల్ల 28వ వార్డులో పలువురు ఇళు ధ్వంసమయ్యాయి. ఇందుకు సంబంధించిన నష్టపరిహారాన్ని చెక్కుల రూపంలో అందజేసిన వార్డు కౌన్సిలర్ సాదేఖా బేగం ఖాదర్ , బాధిత కుటుంబాలకు సాయం అందించారు. అక్బర్ భాష ఇల్లు వర్షం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ ఖాదర్ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కు వివరించడంతో, ఆయన మున్సిపల్ కమిషనర్ మరియు ఎం ఆర్ కి విషయాన్ని తెలియజేశారు. వారు వెంటనే స్పందించి సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. పంచనామ నివేదికను కలెక్టర్ కి పంపించగా, అధికారుల సమీక్ష తర్వాత అక్బర్ భాష కి 16,500 విలువైన చెక్కును అందించారు. కౌన్సిలర్ సాదేఖ బేగం మాట్లాడుతూ, ఈ సహాయం కోసం కృషి చేసిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్ అన్న, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 28వ ,వార్డులోని ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సామాజిక సేవలో ముందుండాలి

**-టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ కుమారుడు కీర్తిశేషులు గజ్జెల వివేక్ 34వ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని జన్మదిన వేడుకలను వరంగల్ శివనగర్ నందుగల డాన్ బాస్కో పిల్లల అనాధ ఆశ్రమము లో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక బాధ్యతలో భాగంగా తన కుమారుడు భౌతికంగా తమ మధ్య లేకపోయినప్పటికీ అతని జన్మదిన వేడుకలను అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆశ్రమంలోని పిల్లలకు అవసరమైన వస్తువులను తన కుమారుని జ్ఞాపకార్థం అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి పిల్లలందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమానాయక్ జిల్లా బాధ్యులు ఇంద్రసేనారెడ్డి, మధు, శంకేశి రాజేష్,ఆనంద్,శ్రీనివాస్, నాగేశ్వరరావు, భరత్,మాడిశెట్టి శ్రీనివాస్,ఆనందరావు, కుమారస్వామి,భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రజావాణిలో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించే విధంగా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 139 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై.వి. గణేష్,హనుమకొండ,పరకాల ఆర్డీవోలు వెంకటేష్,డాక్టర్ కె. నారాయణ,వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగృతి కళాబృందాలచే అవగాహన సదస్సు



తరంగాలు/సంగెం మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలో సోమవారం పోలీస్ జాగృతి కళాబృందం చే సైబర్ క్రైమ్ ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు మూఢనమ్మకాలు గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం వరంగల్ సిపి ఆదేశాల మేరకు సంగెం ఎస్సై నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి గ్రామ ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు మహిళల రక్షణ ఆన్లైన్ మోసాలు డ్రగ్స్ పై మొదలగు నివారణకు గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ సదిరం సారంగం, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు సదరం చంద్రమౌళి, సదిరం రామారావు, సదిరం కుమార్, సదరం సమ్మయ్య, ఏఎస్ఐ సీతారాం, కానిస్టేబుల్ సురేష్, పోలీస్ సిబ్బంది పోలీస్ జాగృతి కళాజాతర బృందం, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంత్యుత్సవ సభకు ఆహ్వానం



తరంగాలు /ప్రతినిధి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనూమాండ్ల ఝాన్సీ రెడ్డి ని కలిసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటి,పాలకుర్తి మండల పద్మశాలి సంఘ నాయకులు స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సెప్టెంబర్ 27 సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటి,పాలకుర్తి మండల,పట్టణ పద్మశాలి సంఘం నాయకులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, వేటా ఫౌండర్ హనూమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని కలిసి పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన స్థలం వద్ద ఈ నెల 27 న నిర్వహించే జయంత్యుత్సవ సభ కు హాజరు కావలసిందిగా కోరారు,ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని,దేశంలోనే మూడో ఐ.ఐ.హెచ్.టి సంస్థను తెలంగాణలో స్థాపించిన ఘనత సీయం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు,పాలకుర్తి నియోజకవర్గ చేనేత,పద్మశాలీలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు,ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్,గూడూరు చేనేత సహకార సంఘం చైర్మన్ రచ్చ కృష్ణమూర్తి,పాలకుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మాచర్ల సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్, కోశాధికారి కూరపాటి సుదర్శన్, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు, జిల్లా పోపా సహాయ కార్యదర్శి జర్నలిస్ట్ చిదురాల ఎల్లయ్య, మాజీ సర్పంచులు మాచర్ల పుల్లయ్య,పోగు శ్రీనివాస్, చిలుకమారి ఉప్పలయ్య, కామారపు సునీల్,చిలుకమారి సోమేశ్వర్,పోగు చిరంజీవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర..




తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 25 9 2024 బుధవారం రోజున నెక్కొండ చెన్నారావుపేట దుగ్గొండి నల్లవెల్లి కానాపురం మరియు నర్సంపేట లోని తొలిదశ ఉద్యమకారులు 1969 మలిదశ ఉద్యమకారులు 2001 తమకు రావలసిన కాంగ్రెస్ మేనిఫెస్టిలో పెట్టిన అంశాలపై ఉద్యమకారులు అందరం కలిసి నర్సంపేట లోని స్థానిక అంబేద్కర్ సెంటర్ చేరుకొని ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకొని ఎమ్మార్వో గారికి మన యొక్క సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది కావున నర్సంపేట డివిజన్లోని తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని తమకు రావలసినటువంటి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలపై వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది కావున ప్రతి ఉద్యమకారుడు పాల్గొని విజయవంతం చేయగలరని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక తరపు నుంచి కోరనైంది ఇట్లు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి...

**-ఈరోజు నెక్కొండ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కును' అందజేశారు**



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి. టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. మ్ ర్ ఓ రాజ్ కుమార్. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండేం రామానంద్. నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్. నర్సంపేట కోర్టు ఎ జీ పి అడ్వకేట్ బండి శివకుమార్. ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు..ఓబీసీ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి. కూసుమ చెన్నకేశవులు. ఈదునూరి సాయి కృష్ణ.షేక్ షబ్బీర్. ఎండీ అన్వర్.మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి.నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్. వరంగల్ జిల్లా ఎన్ ఎస్ ఐ యు ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్.మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భానుప్రకాష్. నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి.మండల్ యూత్ నాయకులు బూరుగు నరేష్. చిన్నూరి కార్తీక్.శీను. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు....

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# దళిత స్మశాన వాటిక ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సిపిఎం బృందం**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

పెద్దమ్మ గడ్డ లోని దళితుల స్మశాన వాటికను అక్రమంగా కూల్చివేసి కబ్జా చేయాలని చూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి స్మశాన వాటికను రక్షించాలని సిపిఎం ప్రతినిధి బృందం కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.సోమవారం కలెక్టర్ ఆఫీస్ ముందు ఆందోళన నిర్వహించి అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ...హనుమకొండ మండలం పెద్దమ్మగడ్డ ప్రాంతంలోని దళితుల స్మశానవాటికకు 1971లో నల్లెల కట్టయ్య తనకు చెందిన భూమిని 4 ఎకరాలు ఇచ్చారు. అప్పటి నుండి ఆ స్థలంలో పెద్దమ్మగడ్డకు చెందిన దళితులు స్మశానవాటికగా ఉపయోగించుకొని ఆ ప్రాంతంలోని చనిపోయిన వారిని దహన సంస్కరణలు,సమాధులు, గోరీలు కట్టుకొంటున్నారు.ఈ స్థలంపై కన్నేసి కబ్జాకు చేయాలని దొంగ కాగితాలు సృష్టించి కిషన్ రాజు,ప్రభాకర్ జ్యోతిలు కోర్టులో కేసులు వేసి దళితులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసారు. అలాగే ఈనెల 19న బుల్డోజర్లు తీసుకొచ్చి స్మశాన వాటిక చుట్టూ నిర్మించిన ప్రహరిగోడను కూల్చి,సుమారుగా 1.5 ఎకరంలో ఉన్న సమాధులను, గోరిలను కూల్చివేసారు. కావున ఇట్టి స్మశానవాటిక భూమిని కబ్జా చేస్తు,సమాధులు,గోరీలను కూల్చివేసిన భూకబ్జాదారులపై చట్ట రీత్య చర్యలు తీసుకొని, వారిపై ఎస్సి, ఎసిటి కేసు నమోదు చేసి,ఇట్టి స్మశానవాటిక స్థలాన్ని రక్షించాలని,చుట్టూ ప్రహరిగోడను నిర్మించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవా రెడ్డి నార్త్ మండల కార్యదర్శి గాదె రమేష్ నాయకులు మంద మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# డైనింగ్ హాల్ కి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:-

చెన్నారావుపేటఅమీనాబాద్ మోడల్ స్కూల్ లో డైనింగ్ హాల్ కి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో మోడల్ స్కూల్లో 30 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్ కు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శిలా ఫలకం వేసి భూమి పూజ చేశారు.అనంతరం ఆ పాఠశాలలోని నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను పరిచయ కార్యక్రమం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,చెన్నారావుపేట ఎంపిడిఓ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-

నెక్కొండ మండలం సాయి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ బండారుపల్లి శ్రీనివాసరావు, చెంచా రావు తండ్రి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో చెందడంతో వారి యొక్క చిత్రపటానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే తో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు అడ్వకేట్ బండి శివకుమార్,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఓబీసీ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కూసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ. షేక్ షబ్బీర్. ఎండీ అన్వర్, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భానుప్రకాష్,నెక్కొండ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి,మండల్ యూత్ నాయకులు బూరుగు నరేష్, చిన్నూరి కార్తీక్ శీను, సాయి రెడ్డి పల్లి గ్రామ పార్టి నాయకులు బిచ్చ నాయక్, పెల్లి రవి. పొనుగోడు సురేష్. సంజీవరెడ్డి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ పీఠం ఎవరికి దక్కేనో....?

**-విశ్వప్రయత్నంలో లీనమైన ఆశావహులు.**
**-ఎస్సీ సామాజిక వర్గంలో మొదలయిన అలజడి.**



తరంగాలు ప్రతినిధి: వర్ధన్నపేట :

వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలక వర్గాలను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వ్యవసాయ మార్కెట్లకు త్వరలోనే పాలక వర్గాలను ప్రకటిస్తామని ఇటీవల ప్రభుత్వం వెల్లడించడంతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లను ప్రకటించింది.ఈ నేపథ్యంలో వర్ధన్నపేట మండల మార్కెట్ కమిటీ ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించారు.దింతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు కాంగ్రెస్ నాయకులు శతవిధాల ప్రయత్నాలను ముమ్మరం చేశారు.ఎవరికీ వారే మార్కెట్ కమిటీ చైర్మన్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.అయితే చైర్మన్గా బరిలో నిలిచేవారు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విజయంలో కీలక పాత్ర వహించిన వారిలో పాత నాయకులతో పాటు కొత్తగా పార్టీలో చేరిన వారు సైతం ఉన్నారు.ఇదంతా బాగానే ఉంది అయితే ఆశావాహులలో కొందరు బర్లు,గోర్లు,తాతల నాటినుండి సాదుతుండగా, మరికొందరు ఎలాగైనా మార్కెట్ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు అధికారులను తప్పుదోవ పట్టించి సర్టిఫికెట్లు సంపాదించి నట్లు మండల కేంద్రంలో చర్చ కొనసాగుతుంది.అధికారులను తప్పుదోవ పట్టించి నకీలి సర్టిఫికెట్లతో అందలమెక్కాలనుకున్న వారిపై స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు దృష్టి సారించి అర్హులకు మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం దక్కేల చూడాలని కాంగ్రెస్ శ్రేణులు, మండల ప్రజలు కోరుతున్నారు.దళిత నేతల మధ్య చైర్మన్ పీఠంకోసం రసవత్తరమైన రాజకీయపోరు నడుస్తోందని కేడర్ చర్చించుకుంటున్నారు.

# ఎస్ ఆర్ ,విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి.

**-తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యం.**
**-ప్రైవేట్ కాలేజీలలోవరుస మరణాలతో బలవుతున్న విద్యార్థులు.**
**-ఎస్ ఆర్ ,కాలేజీలు విద్యార్థులకు శాపంగా మరినాయి.**



తరంగాలు/ఖమ్మం టౌన్/

మృతి చెందిన విద్యార్థి లోకేశ్ కుటుంబానికి తీరనిలోటు విద్యార్థి కుటుంబానికి జిల్లా మంత్రులు నాయ్యం చేయాలి , కాలేజి పర్మిషన్స్ రద్దు చేసి ఇలాంటి ఘటనలు జిల్లా లో జరగకుండా జిల్లా విద్యా శాఖ తగు చర్యలు చేపట్టాలి అని టీఎస్ఎస్ఏ నాయకులు డిమాండ్ చేసినారు.విద్యార్థి మృతికి కారణమైన వారిపై కాలేజ్ యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకొని కఠిన శిక్ష పడేలా చర్యలు చేపట్టి విద్యాశాఖ మరియు ప్రభుత్వం వెంటనే కాలేజి పై చర్యలు తీసుకోవాలని ,దామళ్ళ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**-నూతన చట్టాల ప్రతులు దగ్ధం**




తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కొత్త చట్టాల ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కార్మికుల సంఘాలు ఏర్పాటు చేసుకుంటారని అలా కాకుండా కొత్త చట్టం తీసుకొచ్చి కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పనికి తగ్గ వేతనం పొందే విధంగా కార్మికులు పోరాటం చేస్తారని, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకొచ్చారని ఆరోపించారు. కార్మికులకు నష్టం కలిగే నాలుగు కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, సిఐటియు నాయకులు మంద రాజు, గోవర్ధన్ రెడ్డి,సోములు, క్రాంతి, సతీష్, గౌస్, అజిమ్, వెంకన్న, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి ని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు





తరంగాలు/ నర్సంపేట ఆర్సి :

ఎమ్మార్పీఎస్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు చిలువేరు యాకయ్య ఆధ్వర్యంలో చెన్నారావుపేట ఎస్సై, ఎంపీడీవో గా నూతనంగా బాధితులు చేపట్టిన ఎస్ఐ రాజేందర్ రెడ్డి,ఎంపీడీవో శ్రీవాణి లను ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీవాణి,ఎస్ ఐ రాజేందర్ రెడ్డి లకు పూల గుచ్చం అందజేసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఆకులపల్లి ఉప్పలయ్య, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి వక్కల కుమార్ స్వామి,ఎమ్మార్పీఎస్ మహిళా నాయకురాలు ఈదునూరి కవిత, ఎమ్మార్పీఎస్ చెన్నారావుపేట గ్రామ అధ్యక్షురాలు పైసా రజిత,చేతల వసంత, సమ్మక్కతదితరులు పాల్గొన్నారు.

# జయముఖి ఫార్మసీ కళాశాలలో ఉత్సాహంగా హరితహారం.






నర్సంపేట మండలంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలో హరిత హారాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, అధ్యాపకులు,కళాశాల యాజమాన్యం ఉత్సాహంగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా కళాశాల ఓ ఎస్ డి. చంద్రశేఖర్రెడ్డి. మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం రక్షిస్తే పర్యావరణం మానావాళి ని రక్షిస్తుంది అని విద్యార్థులకి హిత బోధ చేశారు ... ఈ కార్యక్రములో జయముఖి ఫార్మసి కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.ఎస్. వాసుదేవ మూర్తి , డా.జి.అనిల్ కుమార్, కళాశాల ఎన్ స్ స్ ప్రోగ్రాం ఆఫీసర్. టి అశ్విన్ కుమార్ , అధ్యాపకులు,విద్యార్దులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ,కొత్త రుణాల మంజూరీకి సహకరించండి

**-వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం**



తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :

వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నందు రైతు రుణమాఫీ కొత్త రుణాల మంజూరులో బ్యాంకర్లు అలసత్వం వహిస్తున్నారని, సమస్యను పరిష్కరించాలని వర్ధన్నపేట మండలం యువజన కాంగ్రెస్ నాయకులు,నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కుల్ల యాకాంతం వర్ధన్నపేట ఎమ్మెల్యే నివాసంలో కేఆర్ నాగరాజుకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని రైతులకు పూర్తి రైతు రుణమాఫీ కాలేదని సంబంధిత బ్యాంక్ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, తదితరులు ఉన్నారు.

# ఖమ్మం డీ సి ఓ ఆఫీస్ లో హౌసింగ్ సొసైటీ లోగుట్టు

**-ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్**



**తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఎంపిక.. తధానంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో హౌసింగ్ కమిటీ లో చేర్పులు.. మార్పుల పై జర్నలిస్టులలో అనేక సందేహాలు నెలకొన్న ఉన్నాయి.కమిటీని రద్దు చేయాలని లేదా కొత్త సభ్యులను ఎంపిక చేసుకోవాలని,అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి,పదవులను మార్పు చేయాలని, ప్రస్తుతం ఉన్న సభ్యులను తక్షణమే తొలగించి కొత్త వారిని ఎన్నుకోవాలనే పలు ప్రశ్నలకు, సందేహాలకు సమాధానాలు జర్నలిస్టుల ముంగిటకు వచ్చాయి. అవి మీ ముందు ఉంచేందుకు డీ సిఐ ఒ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అధికారులు తెలిపిన సమాధానాలు ఇలా ఉన్నాయి.

1)కమిటీల్లో ఉన్న 9 మంది డైరెక్టర్లను తొలగించడానికి అవకాశం లేదు. ప్రస్తుతం కమిటీలో 9 మంది డైరెక్టర్లు 12 మంది సభ్యులు కలుపుకుని మొత్తం 21 మంది ఉన్నారు. 2)అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి,కోశాధికారి పదవులు ప్రస్తుతం కమిటీలో ఉన్న 9 మంది డైరెక్టర్లు మాత్రమే ఆ పదవులు పొందేందుకు అవకాశం ఉంటుంది.

3) కొత్తగా వచ్చేవారు కేవలం సభ్యులు గానే అదనంగా కమిటీ లోకి తీసుకునే అవకాశం ఉంది

4)కొత్తగా వచ్చే వారికి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులు లేదా డైరెక్టర్లు గా దక్కే అవకాశాలు లేవు.5) కొత్తగా కమిటీలోకి తీసుకున్న సభ్యులను (బైలా ప్రకారం) కొంతకాలం గడిచాక... సభ్యుల ఏకగ్రీవ తీర్మాణ ద్వారా లేదా ఎన్నికల రూపంలో డైరెక్టర్లుగా ఎన్నుకొని అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి,కోశాధికారి పదవుల కోసం పోటీ పడవచ్చు.

(సుమారు 2 సంవత్సరాల అనంతరం బైలా లో పొందుపరిచిన విధంగా)

6) కమిటీ రద్దు చేసుకోవడం అనేది కమిటీ మొత్తం యొక్క నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది.

7) కమిటీ రద్దుకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలకు ఎటువంటి సంబంధం లేదు.

8)కమిటీ పేరును ప్రస్తావిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేస్తే ఆ పేరుకు అనుగుణంగా కమిటీ కొనసాగాల్సి ఉంటుంది.

9) కమిటీ రద్దు కాకుండా, సభ్యులంతా యధా స్థానంలో ఉండి కమిటీ యొక్క కొత్త పేరును ప్రస్తావిస్తే క్షేత్రస్థాయి నుంచి ఆపై స్థాయి వరకు ఆ పేరును మార్పు చేసినట్లు రికార్డుల్లో పొందుపరచాల్సి ఉంటుంది.

8) ఖమ్మం పేరుతో ఏర్పాటు అయినా కమిటీ కేవలం ఖమ్మం పరిధిలో అర్హులైన సభ్యులు సభ్యత్వం పొందిన సభ్యులకు మాత్రమే ప్రభుత్వ ప్రయోజనాలు లబ్ధి చేకూరుతుంది.

9) ఇతర మండలాలు,నియోజకవర్గాలలో ఉన్న జర్నలిస్టులకు లబ్ధి చేకూరే అవకాశాలు లేవు.

10) బైల ఆడిట్ తప్పనిసరిగా ఉండాలి

11) అన్ని యూనియన్లకు కమిటీల్లో స్థానం ఉంటుంది. కమిటీ లోకి ప్రవేశించాలంటే ప్రస్తుతం కేవలం సభ్యులు గానే చేరాల్సి ఉంటుంది. పొంతనలేని సమాధానాలు ఇచ్చారు.కొసమెరుపు ఖమ్మం డి సి ఓ ఆఫీస్ కు వివరాల కోసం టీ జె ఎఫ్ జర్నలిస్టుల బృందం వెళ్లినప్పుడు.. అప్పటికే అక్కడ టి డబ్ల్యూ జె ఎఫ్ ఫెడరేషన్ నాయకులు ప్రత్యక్షమవడం విశేషం మరో ఎపిసోడ్ లో సొసైటీ తయారు చేసిన బైలలో దాగి ఉన్న లోగోట్టు తెలుసుకుందాం.

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొనాలి...





**-వర్ధన్నపేటలో ఘనంగా స్వచ్ఛతా హి సేవ-24**
**-పరిశుభ్రత పై ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు**
**-వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ**

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పరిశు భ్రత పై ప్రత్యేక శ్రద్ధ చూపి స్వచ్ఛతా హి సేవ-24 కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు.సోమవారం మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామైక్య సంఘాల ప్రతినిధులకు, వివోఏలకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఏడవ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు పాటల పోటీలను ఏర్పాటుచేసి అత్యంత ప్రతిభ కనబరిచిన ఎస్విఈపి సీఆర్పీ మహబూబా, అరుణ,స్వరూప, శోభ మొదలగు మహిళలను శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి మహిళ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంకా వారం రోజులపాటు నిర్వహించే పక్షోత్సవాలలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట సెర్ప్ ఏపీఎం వేణు, మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ, సీసీలు గోలి కొమురయ్య, రమేష్, అనిల్, స్వామి, ఇల్లంద పంచాయతీ కార్యదర్శి రామారావు, ఎస్విఈపి సీఆర్పీలు కవిత, మహబూబా ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల వివో అధ్యక్షులు, వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కల్పనకు సత్వర చర్యలు చేపట్టాలి





**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**తరంగాలు ప్రతినిధి/ హనుమకొండ:** హనుమకొండ జిల్లా పరకాలనియోజకవర్గ పరిధిలో యువతకు,మెగా టెక్స్టైల్ పార్కు కోసం భూములిచ్చిన వారికి ఉపాధి కల్పించేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో పరకాల నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళా, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో సంగెం, గీసుకొండ తో పాటు ఇతర మండలాల స్థానికులకు ఉపాధి కల్పన,తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు టెక్స్టైల్ పార్కు కోసం భూములు ఇచ్చిన వారి నుండి మొత్తం 3836మంది ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారికి వివిధ సంస్థలలో ఉపాధి కల్పనకు పూర్తిస్తాయి నివేదికను అధికారులు రూపొందించాలన్నారు. ఉపాధి కల్పనపై రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలన్నారు.వివిధ పరిశ్రమల్లో విడతల వారిగా ఉపాధిని కల్పించాలన్నారు.18 నుండి 35 ఏళ్ల వయసు వారికి ముందుగా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆ తదుపరి మిగతా వయసుల వారికి ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అర్హతమేరకు టెక్స్టైల్ పార్కులో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సెట్విన్ ఎండి మన్మోహన్, పరిశ్రమలు, ఉపాధి కల్పన, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోదాం,సీఎస్సీ సెంటర్ ను ప్రారంభించిన

# టేస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు







**తరంగాలు ప్రతినిధి /వరంగల్:** గ్రేటర్ వరంగల్ 2 వ డివిజన్ వంగపహాడ్ గ్రామంలోని పాక్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాం, సీఎస్సీ (కామన్ సర్వీస్ సెంటర్) నీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్,వైస్ చైర్మన్ రాజ్ కుమార్ గౌడ్,స్థానిక కార్పొరేటర్ రవి నాయక్, డిసిఓ నీరజ,పాక్స్ చైర్మన్లు హరికృష్ణ, గోపాల్ రెడ్డి,రాజేష్ ఖన్నా, డిసిబి డైరెక్టర్ జగన్ మోహన్ రావు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి,మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన,మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు,మాజీ పాక్స్ చైర్మన్ అనిల్ రెడ్డి,పాక్స్ డైరెక్టర్లు రాజు,రేణుకా, అశోక్ యాదవ్, జైపాల్ రెడ్డి,రవీందర్, కల్యాణి,రాజకోటి,గణేష్, శారదా,జనార్ధన్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో

# 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలి

**-బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీల కులగనన చేస్తా అని మాట ఇచ్చి ఇప్పటికీ కులగణన పూర్తిస్థాయిలో చేయకపోవడానికి గల కారణాలు ఏంటి అని ఆయన అన్నారు రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి బీసీల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ రిజర్వేషన్లపై నేటికీ పూర్తి స్పష్టత ఇవ్వకపోవడం బీసీలను కించపరచడమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీలకు స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు కౌన్సిలర్ పదవులకే ఇంత అణిచివేత గురి చేస్తున్నప్పటికీ కూడా బీసీలందరూ ఆలోచన చేసి అగ్రవర్ణాల పార్టీల చేరువ నుండి బయటకి వచ్చి బీసీ సమస్యలపై పోరాటాలు చేయాలని ఆయన అన్నారు రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ లందరూ ఒక్కటిగా ముందుకు వచ్చిన రోజే బీసీల అభ్యున్నతకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో బీసీల పక్షాన బిజెపితో యుద్ధం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ బీసీలను అణచివేత ధోరణికి గురిచేస్తుంది అని ఆయన అన్నారు బీసీలను బిచ్చగాళ్ళుగా చూస్తున్నటువంటి కొంతమంది అగ్రవర్ణ నాయకులకు త్వరలోనే బీసీలు తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు రానున్నది బీసీల రాజ్యమే అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ... బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహ, బీసీ యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి మహేశ్వరపు నరేష్, హరిగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రసాదం కల్తీ చేసిన

# వారి ని కఠినంగా శిక్షించాలి






**వెల్దండ తరంగాలు** శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాలను కల్తీ కి పాల్పడిన వ్యక్తులని తక్షణమే శిక్షించాలి అలాగే భారతదేశం అంతట హిందూ మనోభావాలతో ఆడుకున్న వ్యక్తులని వెంటనే శిక్షించాలని హిందూ సంఘాలు వెల్దండ మండల భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం అదేవిధంగా స్థానిక ఎమ్మార్వో కి అదేవిధంగా సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెల్దండ బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి, శ్రీధర్, విష్ణు, రమేష్, రామకృష్ణ, గిల్వయ్య,పాండు చారి,దశరథం, పాండు, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, మాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి ,ఆనంద్ ,అనిల్ కుమార్ ,పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...

**-కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి...**



కూకట్ పల్లి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి శాలువా కప్పి పూలబొకై అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. సంజీవరావు, కూకట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి , నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల సంక్షేమ అభివృద్ధికి కృషి

**-ఎమెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఈరోజు కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారిస్తామని తెలిపారు.

## మాల కులానికి చెందిన జయరాజ్ ఇంటి స్థలాన్ని ఆక్రమించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

**-ఖమ్మం జిల్లా మాలమహానాడు డిమాండ్.**

**-స్థానిక ఎమ్మెల్యే వెంటనే వారి ఇంటి స్థలాన్ని వారికి ఇప్పించాలా**



**కొణిజర్ల/గ్రామీణం/తరంగాలు**

కొనిజర్ల మండలం రామచంద్రాపురం గ్రామంలో ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన చింతపల్లి జయరాజు కుటుంబ సభ్యుల ఇల్లు ఇంటి స్థలాన్ని ఆక్రమణ చేస్తూ జయరాజు మరణానికి కారణమైన అడపా శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు గౌరవ సలహాదారు లు గుంతెటి వీరభద్రం లింగాల రవికుమార్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మరియు నాయకులు డిమాండ్ చేశారు రామచంద్రాపురం గ్రామం వెళ్లి చింతపల్లి జయరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఇల్లు ఇంటి స్థలాన్ని పరిశీలించారు అనంతరం పోలీసు రెవెన్యూ అధికారులను కలిసి జయరాజు కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సంఘ నేతలు విజ్ఞప్తి చేశారు జయరాజు కుటుంబ సభ్యులపై దాడి చేస్తున్న అడపా శంకరయ్య పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్, పెరుమాళ్ళపల్లి భాస్కర్ ,జమ్మి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ గా జి ఎల్ కుమార్

**మెదక్ జిల్లా తరంగాలు**







మెదక్ జిల్లాలోని జాతీయ మానవహక్కుల కమిటీ మెదక్ జిల్లా చైర్మన్ గా కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ జి లక్ష్మణ్ కుమార్ నియ మిస్తూ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జి ఎల్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణి అర్జీలకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**

ప్రజావాణిలో స్వీకరించిన ఆర్జీలకు ముందు ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆర్డీవో కృష్ణ వేణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యల పైన ఫిర్యాదులను స్వీకరించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 149 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.వచ్చిన దరఖాస్తులో ఎక్కువగా రెవెన్యూ శాఖ 66, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గీసుకొండ మండలం ఊకల్ గ్రామానికి స్టేట్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ అందుకు కారణమైన అధికారులను అభినందించారు.జిల్లాలోని ప్రతి గ్రామం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని, ప్లాస్టిక్ నిర్మూలన జిల్లా గా మార్చుటకు మండలాల ప్రత్యేక అధికారులు మరియు సంబంధిత సిబ్బంది కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్ష మేరకు సంబంధిత శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించినట్లు అయితే చాలా కంప్లైంట్ వస్తున్నాయని, వాటిని సరిచేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. పిల్లల కోరిక మేరకు హాస్టల్స్ లో గ్రంథాలయం ఏర్పాట్లు చర్యలు తీసుకుంటానని, అవసరాన్ని బట్టి హాస్టల్స్ లో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్య పరిరక్షణ విషయంలో హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపాల్ ప్రత్యేక చొరవ చూపాలని ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమాభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం









**-రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**

నిరుపేదల సంక్షేమం అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.సోమవారం వరంగల్ పట్టణంలోని ఎల్బీ నగర్ క్రిస్టల్ గార్డెన్స్లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్, వరంగల్ మండలాలకు చెందిన 454 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 97 లక్షల 96 వేల 308 రూపాయల సీఎం ఆర్ ఎఫ్, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా,వైద్యం అభివృద్ధి సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సాధించి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.అక్టోబర్ 2వ తేదీ నుండి డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులను ప్రతి కుటుంబానికి అందించనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, 104, 108 వాహనాల ద్వారా లక్షల మంది ప్రాణాలను రక్షించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ పై ప్రత్యేక దృష్టి సారించి హైదరాబాద్కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయుటకు బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారని అన్నారు.2050 వరకు జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తున్నామని, ఫార్మా సిటీ, ఐటి సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఎకో టూరిజం, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్టు, లాజిస్టిక్స్ పార్కు, టూరిజం వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. వరంగల్ నగరం ఇన్నర్ రింగ్ రోడ్డు మరియు ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపడుతున్నామని, వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు.కోటి మంది మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నది. అందులో భాగంగా వరంగల్ నగరంలో కూడా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి తెలిపారు.ఇది ప్రజా ప్రజా ప్రభుత్వమని, స్వేచ్ఛ కు ప్రాధాన్యత ఇస్తూ, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి శక్తి వంఛన లేకుండా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.త్వరలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రెండు పడకల గదుల ఇళ్లను కూడా అర్హులకు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు నాగేశ్వరరావు, ఇక్బాల్, కార్పొరేటర్లు, కార్పొరేటర్లు మహమ్మద్ ఫురా?న్, గుండు చందన పూర్ణచందర్, చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్, సురేష్ జోషి ముష్కమల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ, సోమిశెట్టి ప్రవీణ్, బాల్నే సురేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

**విశ్వకర్మ యూత్ కమిటీ అధ్యక్షులు ఎం.వి రాజ్ కుమార్**

## ఆచార్య ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ రథోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్ తరంగాలు**

సెప్టెంబర్ 17 యజ్ఞ మహోత్సవం అనంతరం కుత్బుల్లాపూర్ మండల్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ యూత్ కమిటీ అధ్యక్షులు ఎం.వి రాజ్ కుమార్ ఆచార్య వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 5 రోజులు పూజలు అందుకున్న విశ్వకర్మ భగవానుని ఆదివారము 22 తారీకు సమయం సాయంత్రం 4 గంటలకు రథోత్సవాన్ని పురస్కరించుకొని గణేష్ నగర్, సాయి కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయం నుంచి కన్నె కంటి లక్ష్మణ్ చారి మండల అధ్యక్షులు బాల బ్రహ్మ చారి విశ్వకర్మ రదాన్ని జెండా



ఊపి ఊరేగింపు కార్యక్రమాన్ని మొదలు చేశారు. అనంతరం అంగరంగ వైభవంగా ఊరేగింపుగాతీస్తూ నిమజ్జనానికితరలించారు ఈ యొక్క ఉత్సవానికి మండల అధ్యక్షులు బాల బ్రహ్మచారి తో పాటు రాజు చారి, ప్రవీణ్ చారి, శేష చారి, రామ్మూర్తి చారి, శ్రీనివాస్ చారివిశ్వకర్మ కాలనీ శివ చారి, శ్రీనివాస్ చారి, మండల కమిటీ సభ్యులు, మరియు యూత్ కమిటీ సభ్యులు వెంకట్ చారి, భజరంగ్ చారి, శివ కుమార్ చారి, శ్రీకాంత్ చారి, శివా చారి, వెంకటేష్ చారి, సురేష్ చారి, మోహన్ చారి, శివ, జ్ఞానేశ్వర్ మరియు కమిటీ సభ్యులు అందరూ విశ్వకర్మ సభ్యులు, భక్తులు మొదలగువారు అనేక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# అర్హులైన పేదలందరికీ రేషన్,హెల్త్ కార్డులు ఇస్తాం.





**-త్వరతగతిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఎంపిక.**
**-ఇల్లెందులో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన.**

తరంగాలు/భద్రాద్రి/ప్రతినిధి/
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు నియోజవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఇల్లెందు మండలంలోని ముకుందాపురం నుంచి కట్టుగూడెం వరకు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మాణం చేయబోతున్న బీటీ రోడ్డు,మోడీ కుంట నుంచి రామచంద్రారావు పేట వరకు రూ. 50 లక్షలతో నిర్మాణం చేయబోతున్న బిటి రోడ్డుకు, ఇల్లందు పట్టణంలో రూ.1 కోటితో నిర్మాణం చేయబోతున్న స్విమ్మింగ్ పూల్‌కు, బుగ్గ బాబు రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఆడిటోరియం నిర్మాణం, ఫౌంటెన్ల నిర్మాణం, మోడల్ మార్కెట్ ప్రహరీ గోడ నిర్మాణం, ఆర్ అండ్ ఆర్ కాలనీలో రూ.1.30 కోట్ల వ్యయంతో పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు.
అనంతరం బొజ్జాయిగూడెంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఖమ్మం, మహబూబాబాద్, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జిల్లాలోని వివిధ శాఖలలో సాంక్షన్ అయి వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల




కారణంగా దెబ్బతిన్న రోడ్ల , సిసి రోడ్లు మరమ్మతులు పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు సాంక్షన్ అయి ఉంటే త్వరగా పూర్తి చేయాలని, ఏమైనా సాంక్షన్ కాని పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించి త్వరతగతిన పనులు చేపట్టాలన్నారు. పట్టణాల్లో గ్రామాలలో విద్యుత్ సరఫరా ఆటంకం కలుగకుండా సరఫరా చేయాలని గ్రామాలలో వదులుగా ఉన్న కరెంటు తీగలను సరిచేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని, ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ మంచి నీరు అందజేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్యా వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించిందని, అందుకనుగుణంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా పనిచేయాలన్నారు. జిల్లాలో ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ స్థలాల విషయంలో ఎంత పెద్ద వారివైనా ఉపేక్షించకుండా పోలీసు వారి సహకారంతో ఒక్క గజం కూడా వదలకుండా రాబట్టేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల ఆర్థిక చేయూతకు మహిళాశక్తి ద్వారా యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు నందించాలని సూచించారు. సీఎం రేవంత రెడ్డి న్యాయకత్వంలోని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పేద ప్రజలకు అండగా ఉండడంతో పాటు బడుగు బలహీన దళిత, గిరిజన,మైనారిటీలతో పాటు, ప్రత్యేకించి ఇది గిరిజన ప్రాంతం గిరిజనులకు పూర్తిగా అండగా ఆలోచనలకు తగినట్లుగా అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. అక్టోబర్ 2 నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, హెల్త్ కార్డులు ప్రభుత్వం జారీ చేయనుందని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులను ఫైనల్ చేయబోతుందని చెప్పారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి.పాటిల్, భద్రాచలం ఇటీడీఏ పిఓ బి.రాహుల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, సొసైటీ చైర్మన్లు మూల మధుకర్‌రెడ్డి, వడ్లమూడి దుర్గా ప్రసాద్, మెట్టెల కృష్ణ,మేకల మల్లిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిగ్నల్ గడ్డ రోడ్డుకు 30 రోజుల్లో మోక్షం

**-నేషనల్ హైవే అథారిటీకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే**
**-వెంటనే చర్యలు తీసుకుంటామన్న అధికారులు**
**-త్వరలో తీరనున్న జడ్చర్లవాసుల కష్టాలు**

జడ్చర్ల, సెప్టెంబర్ 23 :తరంగాలు
జడ్చర్లవాసులకు సంకటంగా మారిన సిగ్నల్ గడ్డ రోడ్డు సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తామని నేషనల్ హైవే ఉన్నతాధికారులు హామీ ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ విషయం గురించి తాను హైవే అథారిటీ అధికారులతో ప్రత్యేకంగా కలిసి సిగ్నల్ గడ్డ రోడ్డు గురించి ఫిర్యాదు చేసానని చెప్పారు.జాతీయ రహదారి నెంబర్ 167 నిర్మాణ పనుల్లో భాగంగా జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్ గడ్డ ప్రాంతంలో వంతెనతో పాటుగా రోడ్డును నిర్మిస్తున్నారు. అయితే ఈ నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ ఉదాసీనత, రైల్వే శాఖ నుంచి కొన్ని క్లియరెన్స్ లు రావాల్సి ఉండటం లాంటి వివిధ కారణాలతో ఈ రోడ్డు నిర్మాణం సంవత్సరాల తరబడిగా కొనసాగుతోంది. పనులను కొంత కాలం చేసిన గుత్తేదారు వివిధ కారణాలను చూపుతూ నిర్మాణ పనులను చాలా కాలంగా నిలిపివేయడంతో ఏళ్ల


నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.

తరబడిగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణపనుల్లో భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగడంతో పాటుగా ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ప్రత్యేకించి వర్షాల కారణంగా ఈ రోడ్డు గుంతల్లో బురద పేరుకుపోవడంతో ఆ ప్రాంతంలో ప్రజలు తిరగడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఉన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఈ విషయం గురించి ప్రజలు ఫిర్యాదులు చేసినా ఆయన పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అనిరుధ్ రెడ్డి సోమవారం నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఈ రోడ్డు గురించి ఫిర్యాదు చేసారు. నేషనల్ హైవే అథారిటీ రీజనల్ హెడ్ కృష్ణ ప్రసాద్ కు జడ్చర్ల సిగ్నల్ గడ్డ రోడ్డు దుస్థితిని, ఈ విషయంలో కాంట్రాక్టు సంస్థ నిర్లక్ష్యాన్ని గురించి ఫిర్యాదు చేసారు. ప్రస్తుతం సిగ్నల్ గడ్డ రోడ్డు దుస్థితికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను కూడా ఆయనకు చూపించారు. ఈ విషయంగా స్పందించిన ఆర్ఓ కృష్ణ ప్రసాద్ దీనిపై వెంటనే చర్యలు తీసుకుంటామని, 30 రోజుల్లోపుగా సిగ్నల్ గడ్డలో బీటీ రోడ్డు వేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అనిరుధ్ రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరించారు. హైవే అధికారులు హామీ ఇచ్చిన విధంగానే నెల రోజుల్లో సిగ్నల్ గడ్డ రోడ్డు సమస్య పరిష్కారమౌతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. అధికారులు చెప్పిన గడువు లోపుగా సమస్య పరిష్కారం కాకపోతే ఈ విషయాన్ని తాను మరింత సీరియస్ గా తీసుకొని సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ తరంగాలు
గాజుల రామారం 125 డివిజన్ యండమూరి ఎన్క్లేవ్, ద్వారక నగర్ ఫేజ్ -1 కాలనీల నందు 35 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్నటువంటి సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, డివిజన్ జనరల్ సెక్రటరీ నవాబ్ బాయ్, సుంకరి చందు, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి, బోయిని మహేష్, మసూద్, లక్ష్మణ్, తారా సింగ్, షాకిర్, జునైద్, ఆంజనేయులు, హమీద్, వీరన్న, మహిళా అధ్యక్షురాలు సంధ్య, నాయకురాలు పార్వతి, ఊర్మిళ, దుర్గ, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చందు, సుమన్ రెడ్డి, శేఖర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## 1400 కోట్ల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రాష్ట్ర సచివాలయం ముందు ధర్నా



తెలంగాణ రాష్టం వ్యాప్తంగా సర్పంచ్ ల పెండింగ్ ఉన్న 1400 కోట్ల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రాష్ట్ర సచివాలయం ముందు ధర్నా చేపట్టిన రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క చెప్పడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయినా పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ అవార్డుల్లో దేశం మొత్తం ముప్పై అవార్డులు వస్తే, తెలంగాణ రాష్టానికి 18 అవార్డులు తెచ్చిన ఘనత సర్పలకు దక్కుతుందని గ్రామాల్లో 2014 నుండి 2023 వరకు గ్రామాల్లో సర్పంచ్ లు చేపట్టిన రైతు వేదికలు, గ్రామ పంచాయతీ భావనలు, వైకుంఠ ధామాలు, గ్రామ అభివృద్ధి కోసం ఇంకా ఎన్నో కార్యక్రమలు చేపట్టడం జరిగింది రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ లు తలలు తాకట్టు పెట్టి అప్పులు చేసి పనులు చేయడం జరిగింది అప్పుల భాదలు ఏగలేక ఎందరో సర్పంచ్ లు ఆత్మహత్య చేస్కోవడం జరిగింది అయినా కూడా ఈ ప్రభుత్వానికి జాలి కలగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హెచ్చరించడం ఏమిటంటే ప్రభుత్వం డెడ్ లైన్ పెట్టుకొని పెండింగ్ ఉన్న 1400 కోట్ల బిల్లులను వెంటనే చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చెప్పడతామని సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ లా సంఘం జేఏసీ అధ్యక్షులు కుర్వి యాదయ్య గౌడ్,ఉపధ్యక్షులు మధుసూదన్ రెడ్డి రాష్ట సర్పంచ్ లు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవు "ముఖ్యమంత్రి సహాయ నిధి"

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ తరంగాలు
గాజులరామారం125 డివిజన్ నెహ్రు నగర్ కు చెందిన యు. సోమిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చలించి "ముఖ్యమంత్రి సహాయ నిధి" క్రింద 1,10,000/- రూపాయలను మంజూరు చేయించగా ఈరోజు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు సోమిరెడ్డి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.

## కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొండకింది పుష్ప రెడ్డి నియామకం

**-రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను**



కూకట్ పల్లి తరంగాలు
మేడ్చల్ జిల్లా పరిధిలోని కూకట్ పల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి కొత్త పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రం పరిధిలో పలు జిల్లాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లు, వైస్ చైర్మనలను, కొత్త పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ తో కలుపుకొని మొత్తం 18 మంది సభ్యులతో నూతన కమిటీని ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కొండకింది పుష్ప రెడ్డి, వైస్-చైర్మన్ గా జి. ప్రకాష్ ముదిరాజ్ ని నియమింస్తూ ఉత్తర్వులు శుక్రవారం జారీ చేసిన విషయం తెలిసిందే. వీరితో పాటు మరో 16 మంది పాలకవర్గ సభ్యులతో కూడిన జాబితాను ఏపీసి కార్యదర్శి రఘునందన్ రావు ప్రకటించారు. నూతన పాలక వర్గం నేటి నుండి రెండేళ్ల కాల వ్యవధిలో పని చేయనున్నారు. కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకానికి సహకరించిన కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్, ఇతర నాయకులకు, ప్రతినిధులకు కొండకింది పుష్ప రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె చెప్పారు.




## పుష్పగాడి రూల్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్.

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టి పుష్ప-2 దిరూల్ మీదే. ఈ సినిమాకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా భారతీయ సినీ పరిశ్రమ యావత్ ఎదురుచూస్తున్న సినిమా ఇది. అది మన తెలుగు సినిమా కావడం గర్వకారణం. ఇక 'పుష్ప-2' ది రూల్.. డిసెంబరు 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మరో 75 రోజుల్లో అంటే డిసెంబరు 6న పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ప్రతి సీన్‌కు గూజ్‌బంప్స్‌తో పాటు పుష్ప ది రూల్‌కు అందరూ ఫిదా అయిపోవాల్సిందే అంటున్నారు చిత్ర మేకర్స్. పుష్ప దిరైజ్‌తో బార్డర్‌లు దాటిన ఇమేజ్‌తో.. అద్భుతమైన నటనతో.. ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకపోతున్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప-2'లో మైస్మరైజింగ్ నటన కోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్..మేకింగ్.. కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు.మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యమైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవి శ్రీప్రసాద్ అందించిన అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 ది రూల్ నుండి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతుంది.ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో వున్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్ పరంగానే కాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో వుండబోతుంది. మీరు ఎంత ఎక్స్‌పెక్ట్ చేసిన అంతకు మించి తగ్గేదేలేలా పుష్ప-2 వుండబోతుందని హింట్ ఇస్తున్నారు మేకర్స్ ఇక డిసెంబరు 6న అందరూ పుష్ప ది రూల్ డే అని ఎదురుచూస్తున్నారు.. నో డౌట్ ఈసారి అస్సలు తగ్గేదెలే.. ఇక ఈ సినిమాలో అల్లు అర్జున్, రష్మిక మందన్నతోపాటు ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ కీలక పాత్రలో నటిస్తున్నారు.




## హరిహరవీరమల్లుపై కీలక అప్‌డేట్

### మార్చి 28న విడుదల కానున్నట్లు ప్రకటన

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపుదశకు చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 'హరిహర వీరమల్లు' రిలీజ్ డేట్‌ను చిత్రబృందం తాజాగా ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా దీనిని విడుదల చేయనున్నట్లు తెలిపింది. 'అన్‌స్టాపబుల్ ఫోర్స్, అన్‌బ్రేకబుల్ స్పిరిట్ మార్చి 28న విడుదల కానుంది' అని పేర్కొంది. దీనిపై పవన్ అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో ఈ సినిమా చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. తన సన్నివేశాలను పూర్తి చేసేందుకు తాజాగా ఆయన అంగీకరించారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం 7 గంటలకు విజయవాడలో సిద్ధం చేసిన భారీ సెట్‌లో షూట్ మొదలైంది. ఈ విషయాన్నీ చిత్రనిర్మాణ సంస్థ తెలియజేసింది. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ నిక్ పాల్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఇక్కడ షూట్ చేయనున్నారని సమాచారం. పవన్‌తోపాటు కీలక నటీనటులు ఇందులో భాగం కానున్నారని తెలుస్తోంది.రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. అనుపమ్‌ఖేర్, బాబీ డియోల్, నిధి అగర్వాల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది.

## శివగామి పాత్రను స్ఫూర్తిగా తీసుకున్నా

### స్వాగ్ భామ రీతూ వర్మ



హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా కథను నమ్మి సినిమాలు చేసే యాక్టర్లలో ముందుంటాడు శ్రీ విష్ణు . ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం స్వాగ్ . హసిత్ గోలి దర్శకత్వం వహిస్తున్నాడు. పెళ్లి చూపులు ఫేం రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. దక్షా నగార్కర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. స్వాగ్‌లో రీతూవర్మ వింజామర వంశపు రాణి రుక్మిణి దేవి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే రాజసం ఉట్టిపడే రాయల్ లుక్‌ను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం అక్టోబర్ 4న గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది స్వాగ్ టీం. ఈ సినిమాతో రీతూవర్మ శ్రీవిష్ణుతో కలిసి పదకొండేళ్ల (ప్రేమ ఇష్క్ కాదల్) తర్వాత సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతుంది. కాగా ప్రమోషనల్ ఇంటర్వ్యూలో రీతూవర్మ సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ సినిమా ముందుగా అనుకున్న ప్రకారం గతేడాది విడుదల కావాల్సింది. పదేండ్ల తర్వాత వీఎఫ్ఎక్స్ పనుల కారణంగా కొంత ఆలస్యమవుతూ వచ్చింది. మేమిద్దరం (శ్రీవిష్ణు, రీతూవర్మ) చాలా సిగ్గపడే వ్యక్తులం. ఇద్దరి మధ్య ఉన్న కామన్ థింగ్ అదే. కానీ చాలా ఏండ్లుగా అతన్ని చూస్తున్నా. ఇండస్ట్రీలో తనకంటూ ఒక సముచిత స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. సినిమాలో నా పాత్రకు బాహుబలిలో రమ్యకృష్ణ పోషించిన రాజమాత శివగామి పాత్రను స్ఫూర్తిగా తీసుకున్నానని చెప్పుకొచ్చింది రీతూ వర్మ. ఆడ అందరూ అక్టోబర్ 4న థియేటర్లకు వచ్చేయండి.. అంటూ ఇప్పటికే శ్రీవిష్ణు టీం రిలీజ్ చేసిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. చారిత్రక నేపథ్యం ఉన్న శ్వాగణిక వంశం కథ నేపథ్యానికి కామెడీ బ్యాక్‌డ్రాప్‌ను జోడిస్తూ.. వస్తోన్న ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. స్వాగ్‌కు వివేక్ సాగర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. మేకర్స్ మరోవైపు ఇప్పటికే స్వాగ్ ప్రపంచానికి మరింత రాజసం.. అంటూ షేర్ చేసిన దక్షా నగార్కర్ లుక్ కూడా సోషల్ మీడియాలో రౌండప్ చేస్తోంది. ఇక బాబా సెహెగల్ పాడిన సింగరో సింగ సాంగ్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

## కన్నప్ప నుంచి మారెమ్మ పోస్టర్ విడుదల


మంచు ఫ్యామిలీ అభిమానులు ఎదురుచూస్తున్న సోమవారం రానే వచ్చింది. ఈ రోజు కన్నప్ప చిత్రం నుంచి మరో నూతన అప్డేట్ వచ్చింది. ఇప్పటికే గడిచిన రెండు నెలలుగా ప్రతి సోమవారం కన్నప్ప సినిమాలో నటించిన నటీనటులను రివీల్ చేస్తూ వాళ్ల పాత్రలను పరిచయం చేస్తు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే అక్షయ్ కుమార్, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, టిక్కి పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లు రిలీజ్ చేశారు. తాజాగా ఈ కన్నప్ప సినిమాలో నటిస్తున్న మరో సీనియర్ నటి ఐశ్వర్య ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. అంతేకాదు ఆమె నటించిన మారెమ్మ పాత్రను, చేసే పనిని రివీల్ చేశారు. అడవిని పీడించే ఆరాచకం.. మారెమ్మ.. కుతంత్రమే తన మంత్రం అంటూ ట్యాగ్ లైన్ తగిలించారు. ఈ లుక్‌లో ఐశ్వర్య చాలా భయంకరంగా, క్రూరంగా ఉంది. ఇప్పుడు ఈ పోస్టర్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మంచు విష్ణు కలల సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు మహాభారతం సీరియల్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.




## ట్రిప్‌లో స్టైలిష్‌గా ప్రియాంకా జవాల్కర్..

టాక్సీవాలా సినిమాతో తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ప్రియాంకా జవాల్కర్ 2018లో విజయ్‌దేవరకొండతో కలిసి నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా.. ప్రియాంకా జవాల్కర్‌కు మాత్రం మంచి ఫ్యాన్ బేస్ సంపాదించి పెట్టింది. ఆ తర్వాత ఎస్ఆర్ కల్యాణ మండపం సినిమాతో మంచి బ్రేక్ అందుకుంది. 2024లో టిల్లు 2తో మెరిసిన ఈ బ్యూటీ కొత్త సినిమా ప్రకటించాల్సి ఉంది. ఈ భామ ప్రస్తుతం స్టైలిష్‌గా ప్రెట్టీ ఉమెన్ అవతార్‌లోకి మారిపోయిన లుక్స్ నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడికెళ్లిందనే కదా మీ డౌటు. పాపులర్ సిటీ న్యూయార్క్. ఎడ్వర్డ్ : యువరాణి ఓ గుర్రం ద్వారా రక్షించబడిన తర్వాత ఏమి జరుగుతుంది? వివియన్ : ఆమె వెంటనే అతన్ని రక్షించింది! ప్రెట్టీ ఉమెన్ సినిమా నుండి.. మీరు చూశారా? అంటూ క్యాప్షన్ ఇచ్చింది ప్రియాంకా జవాల్కర్. ప్రియాంకా జవాల్కర్ బ్లాక్ టాప్, సిల్వర్ జాకెట్ మ్యాచింగ్ ప్యాంట్స్‌లో స్టైలిష్‌గా కనిపిస్తూ నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండాచేస్తోంది. ఐకానిక్ స్ట్రీట్స్ మనహట్టన్ వీధుల్లో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిస్తూ దిగిన ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి మరి.

న్యూయార్క్ వీధుల్లో ఇలా..



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**